18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 22 మార్చి 2025 | పేజీలు 15

# పెన్న అహోబిలం బంగారు నగల దోపిడీ యత్నంపై విచారణ

## తహాశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా వివరాలు సేకరణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెన్నహోబిలం బంగారు నగల దోపిడీ యత్నంపై సమగ్ర విచారణ జరిపి, విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం విచారణ పేరుతో పెన్నోహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చిన తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 18 వ తేదీ మంగళవారం ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన నగదు కానుకలను లెక్కించినట్లు తెలిపారు. ఈ క్రమంలో నిలువు దోపిడి కానుకగా భక్తురాలు మొక్కుబడి తీర్చుకునేందుకు తన ఒంటిమీద ఉన్న సుమారు ఐదు తులాల బంగారాన్ని హుండీలో సమర్పించినట్లు తెలుస్తోందన్నారు. ఆగస్టు 18వ తేదీ మంగళవారం జిల్లా దేవదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగినట్లు వెల్లడించారు. మొక్కుబడిగా భక్తురాలు హుండీలో సమర్పించిన బంగారు సొత్తులను కొందరు ఇంటి దొంగలు తస్కరించేందుకు యత్నించి, తిరిగి హుండీలో వేసినట్లు పెద్ద ఎత్తున దుమారం రేగడంతో జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు

మిగతా 3లో




# మత్స్యశాఖలో మాయలు..!

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కొందరు అధికారులు

- అనధికారిక చేపల వేటతో కాసులు వర్షం
- అర్హులైన జాలర్లకు అన్యాయం చేస్తున్న సొసైటీ అధ్యక్షుడు
- ఓ బాధిత జాలరి కుటుంబం జిల్లా కలెక్టర్ కు విన్నపాలు

**ఇంటిగుట్టు పెరుమాళ్ళకే ఎరుక.. అన్నట్లుగా ఉన్నతంగా చాలామందికి తెలియని ఆ మత్స్య శాఖలో అవినీతి మాయలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఇక్కడ కొందరు ఫిషర్ మెన్లు కూడా ఎఫ్డివోలుగా అవతారం ఎత్తి అంతా వారే అన్నట్లుగా చాపల వ్యాపారం పెట్టేసారని తెలిసింది. పలు రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ విలయతాండవం చేస్తున్న కారణంగా చేపలకు బాగా గిరాకీ పెరిగిందని చెప్పవచ్చు. అందులోనూ వేసవి కావడంతో చికెన్ కన్నా చేపలకి ఎక్కువ మంది మొగ్గుచూపుతుండడంతో ఆ శాఖలోని కొందరు అధికారులు కాసుల పంట కురిపించుకుంటున్నారు.**

**అనంతపురం, మేజర్ న్యూస్:** మచ్చుకు ఒకటి ఉదాహరణకు తీసుకుంటే వెలుగులోకి శింగనమల చెరువులో అనధికారిక వేట శింగనమల చెరువులో అధికారికంగా 115 మంది భాగస్తులు ఉన్నారని, అనధికారికంగా 116 మంది చేపల వేట భాగస్తులు ఉన్నారని సమాచారం. అయితే అర్హులైన జాలర్లను చేపల వేటలో భాగస్వాములుగా చేర్చుకోవాల్సి ఉండగా రెండేళ్ల నుంచి భాగస్తులుగా చేర్చుకోమని పలువురు ఉన్నతంగా అధికారులను, సొసైటీ అధ్యక్షుడిని బ్రతిమిలాడిన కనికరించడం లేదని తెలిసింది. ఇదే విషయం ఓ బాధిత కుటుంబానికి చెందిన శ్రీనివాసులు అనే ఓ జాలరి కుమారుడు అశోక్

04



# కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఆరు అసెంబ్లీ నియోజక వర్గాల్లోని పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వారిగా ఎలక్ట్రోరోల్ సంఖ్య, నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలు, బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు నియామకం, శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఆధార్ నెంబర్ కు ఎలక్ట్రోరల్ అనుసంధానం చేయడం వంటి అంశాలను ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రాజకీయ పార్టీలు ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా

మిగతా 3లో



# నేడు శ్రీవారి తీర్థవాది

**కదిరి, మేజర్ న్యూస్ :**

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీవారి తీర్థవాది కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ మూర్తులకు భృగు తీర్థం వద్ద స్తపన తిరుమంజనం , చక్ర స్నానం చేయించి ఆలయం వద్దకు తీసుకు వచ్చిన అనంతరం ఆరాధన, అభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాలు అర్చకులు నిర్వహిస్తారు. కార్యక్రమానికి ఉభయదారులుగా పట్టణానికి చెందిన తాయి అశ్వర్థ నారాయణ శెట్టి, సాయి ప్రభాకర్ గుప్తా అండ్ సన్స్ వ్యవహరిస్తారు.

**అనంతలో మల్టీ లెవెల్ మార్కెట్ స్కీములో స్కామ్ గొలుసు కట్టు పేరుతో నిలువు దోపిడీ**




# నిరుద్యోగులకు ఉరితాళ్ళు!

**ఊరించేలా రిసార్ట్ లలో పసందైన సమావేశాలు**

**జేబులకు చిల్లు.. ఒళ్ళు గుళ్ళు అవుతున్నా పట్టించుకోని నిఘా సంస్థలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ నెట్వర్క్ :**

నిరుద్యోగులే టార్గెట్‌గా మోసం మోసం మోసం... ఎక్కడ చూసినా ఉపాధి కల్పిస్తున్నట్లుగా కలరింగ్ ఇస్తూ కరువు జిల్లా అనంతను మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో పెద్ద స్కామ్ జరుగుతుందనీ తెలుస్తోంది. పెద్ద పెద్ద నగరాలకు పరిమితమైన మల్టీ లెవర్ మార్కెటింగ్ స్కీము లు ప్రస్తుతం చిన్నచిన్న నగరాలను కూడా విస్తరిస్తూ సామాన్యుల బలహీనతను సొమ్ము చేసుకుంటున్నాయని తెలిసింది.

మిగతా 2లో




# అర్ధరాత్రి ఏఎన్ఎం విద్యార్థిని మిస్సింగ్..

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం..**

**పట్టించుకోని ఉన్నతాధికారులు..**

**అధికార యంత్రాంగం తీరుపై సర్వత్రా విమర్శలు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలక విభాగం అయిన గైనిక్ విభాగంలో విధులు నిర్వహించాల్సిన ఓ ఏఎన్ఎం నర్సింగ్ అప్రెంటిస్షిప్ చేస్తున్న ఓ విద్యార్థిని అర్ధరాత్రి కనిపించకుండా పోయింది. బాత్రూం కు వెళ్లి వస్తానని బుధవారం అర్ధరాత్రి 12 గంటల 30 నిమిషాలకు ఆమె సంబంధిత వార్డు నుంచి చెప్పి వెళ్లిపోయింది. అయితే ఆమె గంట సమయం గడిచిన రాకపోవడంతో వారి తోటి సన్నిహితులు వెతకడం ప్రారంభించారు. ఆమె కనిపించకపోవడంతో

మిగతా 3లో

## శ్రీ సంగమేశ్వర దేవాలయంలో తల్లి బిడ్డకి పాలిచ్చు గదిని ప్రారంభించిన

### అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న



**కూడేరు మేజర్ న్యూస్:** ఉరవ కొండ ప్రాజెక్ట్ కూడేరు మండలం నందు ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి కూడేరు సర్పంచ్ లలితమ్మ. ఆధ్వర్యంలో శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు జాయింట్ కలెక్టర్ వినూత్న చేతులమీదుగా "తల్లి పాలు ఇచ్చు గది" ప్రారంభించారు, ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ.. స్థానికంగా ఉంటే సంగమేశ్వర స్వామి దేవస్థానం కు వచ్చు తల్లులకు ప్రత్యేకంగా బిడ్డకు పాలు ఇవ్వడానికి ఏ రకమైన సదుపాయం లేనందున వారికి ప్రత్యేకంగా వారికీ గది కేటాయించి ఏ ఇబ్బంది లేకుండా ఉండే దానికి ప్రత్యేకంగా పాలు ఇచ్చు గదిని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు ్న, ఈ కార్యక్రమంలో, సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్, సాయికుమార్, దేవరకొండ బాలాజీ శర్మ, అర్చకులు మహేష్, ఆశ,సభ్యులు, పాల్గొన్నారు. సిడిపిఓ శ్రీదేవి,అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ, కల్పనా బీపీసీ, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి దేవి, అంగన్వాడి కార్యకర్తలు, నాగలక్ష్మి, శ్యామల, నిర్మల, కళావతి, కుమారి, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ నాగలక్ష్మి లీలావతి, ఇంకా పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటకు రోగం... రైతుకు నష్టం

### - దాదాపు రెండు లక్షల వరకు పంట నష్టం - అధికారులే ఆదుకోవాలి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆవులన్న గ్రామానికి చెందిన చాకలి మల్లికార్జున అనే రైతు దాదాపు 7 ఎకరాల్లో రెండు లక్షల పెట్టుబడితో మొక్కజొన్న పంటను సాగు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం మొక్కజొన్న విత్తనాలు హైదరాబాదు నుంచి తీసుకువచ్చి పంట సాగు చేసేవాడనని దిగబడి కూడా బాగానే వచ్చేదని, కానీ ఈ సంవత్సరం పంట ప్రతి సంవత్సరం మాదిరిగా హైదరాబాద్ నుంచి విత్తనాలు తెచ్చి సాగజేయడం జరిగిందని పంటకు నీరు, మందులు, ప్రతి సంవత్సరం మాదిరిగా సక్రమంగా వేయడం జరిగిందని కానీ వాతావరణం దృష్ట్యా, విత్తనాల వల్ల ఏమో కానీ పంట నాశరకంగా రావడంతో పెట్టిన పెట్టబడి రావడమే కష్టతరంగా మారిందని రైతు వాపోయారు. కావున అధికారులు మా పంట పొలాలను సందర్శించి నష్టపోయిన పంటను చూసి మాకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించు కుంటున్నానని రైతు తెలిపారు.

## అంగన్వాడి కార్యకర్త... బాలికలు, గర్భిణీలకు శిశువులకు రక్షణ కవచముగా పనిచేయాలి - సిడిపిఓ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అంగన్వాడి కార్యకర్త అంటేనే శిశువులకు బాలికలకు మహిళలకు ఒక రక్షణ కవచంగా ఉపయోగపడాలని సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కణేకల్ లో పోషణ్ బి పడాయిబి అంగన్వాడి కార్యకర్తలకు ఐసిడిఎస్ కార్యాలయం మరియు ఎంపీడీఓ ఆఫీస్ నందు ట్రైనింగ్ కార్యక్రమం శుక్రవారం నుంచి మొదలై ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ శిక్షణ రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా కార్యకర్తల అందరికీ నవచేతన మరియు ఆధార్ శిలా గురించి పూర్తి అవగాహన ఇవ్వడంతో పాటుగా బిడ్డ తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచి పుట్టిన ఆరు సంవత్సరాల వరకు బిడ్డకు సంబంధించి పూర్తి సమాచారం, మరియు సంరక్షణ సంరక్షణ సమాచారం మొత్తం కూడా అంగన్వాడీ కార్యకర్త బాధ్యతగా నిర్వహించాల్సిన అవసరం ఉంటుంది అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఈసీసీ ప్రాముఖ్యత ప్రతి కేంద్రంలో కచ్చితంగా ఎడ్యుకేషన్ ప్రతి చైల్డ్ కి ఇచ్చే ఉద్దేశంతోటి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది శిక్షణ లో సూపర్వైజర్స్ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొంటారన్నారు. ఈ దశలో పిల్లల్లో సమగ్ర అభివృద్ధి జరిగేలా ప్రతీ కార్యకర్త బాధ్యతగా పోషణ అవసరం అన్నారు. చదువు అవసరం అనేలా ఫ్రీ స్కూల్స్ కార్యక్రమాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ విద్యా విధానంలో అంగన్వాడీ లలో ప్రైమరీ 1.2 ప్రతిష్టత్మకంగా నిర్వహించేలా అంగన్వాడీ కార్యకర్తలకి శిక్షణ ఇస్తామని సీడీపీఓ తెలిపారు. బెంగళూరు లో స్టేట్ లెవెల్ లో ట్రైనింగ్ అయిన రిసోర్స్ పర్సన్స్ సీడీపీఓ మరియు సూపర్వైజర్స్ తో వారికీ శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపెర్వైసోర్స్ గీత, రమాదేవి మరియు శాంత పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉరితాళ్లు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

గుట్టుగా గొలుసుకట్టు సూటు బూటు వేసుకుని వస్తారు, బిజినెస్ ప్లాన్ ఉంది వింటావా అంటారు, లక్షలు లక్షలు వచ్చి పడతాయి, ఇందులో చేరితే కార్లు, డూప్లెక్స్ బంగ్లాలు కొనవచ్చు, విదేశాలకు హాలిడే ట్రిప్పులకు వెళ్ళొచ్చు అని అర చేతిలో వైకుంఠం చూపిస్తుండడంతో సామాన్యులు సులువుగా మోసపోతున్నారు. రూ.20 వేలు చెల్లిస్తే సభ్యత్వంతో పాటు అంతే విలువైన ఉత్పత్తులను (వివిధ రకాలైన వస్తువులు) ఇస్తామని వీటి అమ్మకం వల్ల రూ.2 వేల లాభం వస్తుందని, మరో ఇద్దరిని చేర్పిస్తే మరో రూ.3 వేల లాభం వస్తుందని ఇలా సభ్యులు చేరినా కొద్దీ రూ.లక్షలు మీ జేబుల్లో వచ్చి పడతాయని చెపుతుండడంతో పలువురు వీరి వలకు చిక్కుతున్నారు.

### దీని వ్యవహారం ఏమిటంటే..

ఇప్పటికే అనేక మల్టీలెవల్ మార్కెటింగ్ కంపెనీలు సామాన్యులకు కుచ్చుటోపీ పెట్టి నిండా ముంచుతున్న ఉదంతాలు వెలుగు చూస్తుండగా తాజాగా మరో కంపెనీ అనంతపురం ప్రాంతంలో గుటుచ్చప్పుడు కాకుండా తన కార్యకలాపాలు సాగిస్తోంది . సురక్షితమైన షాపింగ్ పేరిట మార్కెట్లోకి వచ్చిన ఈ వ్యాపారం ముందుగా రకరకాల వస్తువులైనా ట్రావెల్ బ్యాగ్, రాయల్ డిన్నర్ సెట్, నిర్మల్ సూట్ డ్రెస్, ఫేస్ క్రీమ్స్ అంటగడుతున్నారు. వీటి కోసం 20,000 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. వీటిని ఇతర వ్యక్తులతో మీరు షాపింగ్ చేయించడం వల్ల రూ.2 వేల కమీషన్ వస్తుందని, దీంతో పాటు మరో ఇద్దరిని చేర్చడం ద్వారా మరో రూ.5 వేలు, వారు మరో ఇద్దరిని చేర్చడం ద్వారా చైన్ పెరిగి మీ ఖాతాల్లో రూ.లక్షలు జమ అవుతాయని నమ్మబలుకుతూ తేలిగ్గా బురిడీ కొట్టిస్తున్నారు. ఈ వ్యాపారం అంతా బహిరంగంగా నగరం బయట ఉన్న ఫంక్షన్ హాళ్లలో సాగిస్తున్నారని సమాచారం.

### ఖరీదైన రిసార్టుల్లో సమావేశాలు

సామాన్యులను బురిడీ కొట్టించడానికి వీరు ఖరీదైన రిసార్టుల్లో సమావేశాలు పెడతారు. సూటు, బూటు వేసుకుని మహా గురూజీ అంటూ కనికట్టు మాటలతో మభ్యపెడుతుంటారు. అరచేతిలో స్వర్గం చూపిస్తుంటారు. అంతేకాక కొంత మందిని తీసుకొచ్చి ఇప్పటికే రూ. లక్షలు తమ బ్యాంక్ అకౌంట్లో పడుతున్నట్లు, కార్లు ఇల్లు కొన్నట్టు, విదేశాల టూర్ తిరిగినట్టు చెప్పిస్తుంటారు. దీంతో పలువురు యువకులు తమ తల్లిదండ్రులు వద్దంటున్నా వీరికి సొమ్ముచెల్లించి డబ్బులు నష్టపోయి, జరిగిన మోసాన్ని చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికైనా పోలీసులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలి

### స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు..

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రక్తదానం అన్ని దానాలలో కన్నా గొప్పదని, రక్తదానం ప్రాణదానంతో సమానమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రామకృష్ణ, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ధనుంజయ, రెడ్ క్రాస్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ జీవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జి రామకృష్ణ అధ్యక్షతన ఎన్.ఎస్. ఎస్, ఎన్. సి. సి, ఆర్. ఆర్. సి, రెడ్ క్రాస్, సత్య సాయి సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, దాని ఆవశ్యకత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత అధ్యాపకులు, సత్య సాయి సేవా జిల్లా మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ ధనుంజయ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానం లాంటిదని, రక్తదానం చేయడం వలన చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విశిష్ట అతిథిగా హాజరైన రెడ్ క్రాస్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం మానవాళికి అత్యంత ముఖ్యమైన సామాజిక సేవగా అభివర్ణించారు. మానవత్వంతో మనం ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయాలని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ



విద్యార్థి దశనుంచే తనలో సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సరైన సమయానికి రక్తదానం చేయగలిగిన వారు దైవం కంటే ఎంతో గొప్ప వారని గుర్తు చేశారు. విద్యార్థులు విధిగా ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి లో పాల్గొని సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని చెప్పారు. ఇందులో భాగంగా దాదాపు 30 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. రామకృష్ణ అధ్యాపక బృందంతో అతిథులను శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి ఎన్ మస్తానప్ప, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా ఆదినారాయణ, ఎన్. ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకట రాముడు, ఎం పరమేష్, ఆంగ్ల ఉపన్యాసకులు ఎస్ నారాయణస్వామి, హిందీ ఉపన్యాసకులు డాక్టర్ జె కృష్ణవేణి, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ పి. రమేష్ బాబు, కె సుజాత, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ అయ్యన్న, కామర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, సీతారాం గుప్తా, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు : ఎంఈఓ



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నరసింహారాజు తెలియజేశారు. పరీక్షలకు 568 విద్యార్థులు హాజరయ్యారు.ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యా రు.పరీక్షా కేంద్రాలను శింగనమల మండల ఎంఈఓ అధికారులులు ఇద్దరు తనిఖీ చేసి విద్యార్థుల కోసం పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేయించినట్లు తెలియజేశారు. ఎంఈఓ నరసింహారాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 293 మంది విద్యార్థులలో 293 మంది హాజరయ్యారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 130 మంది విద్యార్థులు,కేజీబీవీ పాఠశాల లో 140 మంది విద్యార్థులలో 139 మంది హాజరైనట్లు తెలియజేశారు. ఒక విద్యార్థి గైర్హాజర్ అయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందో బస్తు ఎర్పాటు చేసినట్లు సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.

## సజావుగా పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 9మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2.శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెండు పరీక్ష కేంద్రాలలో 422 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 413 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని 9మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు. శుక్రవారం జయ నాయక్ ఆధ్వర్యంలో స్క్వాడ్ బెలుగుప్ప పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

## పదో తరగతి పరీక్షకు 28 మంది గైర్హాజరు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షకు 28మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పది పరీక్షకు సంబంధించి వివరాలను మండలం విద్యాశాఖ అధికారులు హెచ్ ఈశ్వరప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షకు మొత్తం 1074 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 1046 విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు రాసినట్లు తెలిపారు. 28 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. వేసవి ఎండలో దృష్టిలో ఉంచుకొని తాగునీటి వసతులతో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచినట్లు ఎంఈఓ హెచ్ ఈశ్వరప్ప తెలిపారు.

## వర్గీకరణ విజయసారథికి పాలాభిషేకం



**గుత్తి, మేజర్ న్యూస్ :** గత 30సంవత్సరాలంగా వర్గీకరణ కోసం పోరాటం చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్ర పటంకు శుక్రవారం గాంధీ సర్కిల్ నందు యంఆర్పీస్ అధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. 20/03/2025 ఏపీ అసెంబ్లీలో చట్టం ఆమోదించబడినలో భాగంగా మందకృష్ణ మాదిగ ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా నిలిచినటువంటి మేధావులకు గుత్తి మండల ఎంఆర్పిఎస్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎన్ ఈరన్న, నాగేంద్ర, ఎన్ వీరాంజనేయులు. లక్ష్మీనారాయణ, అయ్యప్ప చలపతి, ఓబులేసు, లక్ష్మన్న, లక్ష్మీనారాయణ, రాజు, సుంకన్న, సుధాకర్, సూరి, రామాంజనేయులు, రాముడు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# అర్ధరాత్రి ఏఎన్ఎం విద్యార్థిని మిస్సింగ్

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒక్కసారిగా కంగు తిన్నారు. ఆమెకు సంబంధించిన మొబైల్ ఫోన్ కూడా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర హైరానా పడ్డారు. దీంతో అక్కడ వారికి ఇన్చార్జిగా వ్యవహరించే డేటా ఎంట్రీ ఆపరేటర్ కు సమాచారాన్ని అందించారు. ఈ విష యం తనకు ఎందుకు చెబుతున్నారు అటూ ఆమె తెలిపింది. ఇక్కడే అసలైన కథ మొదలవుతుంది. సాధారణంగా నర్సింగ్ ట్రైనింగ్ విద్యార్థులు కావడంతో వారి వ్యవహారాన్ని నర్సింగ్ కు సంబంధించిన ఉన్నతాధికారి అధికారిగా వ్యవహరించడం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కొనసాగుతుంది. కానీ అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పూర్తిగా భిన్నం. వారి వ్యవహారాన్ని ఎలాంటి సంబంధం లేని ఓ ఉన్నతాధికారి అయిన వైద్యాధికారిని వ్యవహరిస్తోంది.

## నిబంధనలకు విరుద్ధంగా

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆ వైద్య శాఖ ఉన్నతాధికారిని నిబంధనలకు విరుద్ధంగా వారి వ్యవహారాన్ని చూస్తోంది. దీనికి ప్రధాన కారణం ఆమె ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అత్యంత సమీపంలో ఓ ప్రైవేటు క్లినిక్ ను నిర్వహిస్తోంది. అందులో విధులు నిర్వహించేది విధులలో పాల్గొనేది మొత్తం ఇక్కడ ట్రైనింగ్ చేస్తున్న విద్యార్థులేనే అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తన క్లినిక్ నిర్వహించుకునేందుకు వారిని తాను చూస్తానని చెప్పి తన నిబంధనలను విరుద్ధంగా వ్యవహరిస్తూ వ్యవహారాన్ని నడిపింది. ఉన్నతాధికారులకు ఈ వ్యవహారం మొత్తం తెలిసిన దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దాని ఫలితంగా సంబంధిత డేటా ఎంట్రీ ఆపరేటర్ వారి వ్యవహారాలను చక్కబెడుతోంది.

## మిస్సింగ్ వ్యవహారంలో ఏమి జరిగింది

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ట్రైనింగ్ నిర్వహించే ఆ విద్యార్థిని ఒక్కసారిగా కనిపించకపోవడంతో అప్పుడే చేరుకున్న అధికారులు హడావుడి చేశారు. సంబంధిత అధికారులతో విచారణ చేస్తే అనేక వ్యవహారాలు బయటికి వచ్చాయి. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులను బాధ్యులను చేయకుండా కేవలం నిర్లక్ష్యంతో వ్యవహరించిన వ్యవహారం తీవ్ర తలనొప్పిగా మారింది. దీంతో ఆమెకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయగా వారు ఆమెను వెతికే పనిలో పడ్డారు. దీంతో శుక్రవారం మధ్యాహ్న సమయంలో ఆమెకు ఫోన్ అందుబాటులోకి రాగా ఆమె ఎంతో తీరికగా తాను తన ఇంటిలో ఉన్నానని చెప్పినట్లు చెబుతున్నారు.

## ఆసుపత్రిలో ఎందుకింత నిర్లక్ష్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి నిదర్శనంగా జరుగుతున్న అనేక తంతులను ఎప్పటికప్పుడు నివారించాల్సిన ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆసుపత్రిలో వ్యవహారాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఉన్నతాధికారికి ఎలాంటి వ్యవహారం పట్టకపోవడంతో ఇలాంటి చర్యలు రోజు జరుగుతున్నాయని తీవ్రంగా విమర్శిస్తున్నారు. సంబంధిత శాఖలపై ఎలాంటి పట్టువిడుపు లేకపోవడంతో ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ కనీసం ఆసుపత్రి వ్యవహారాన్ని రచ్చకు ఈడుస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగంలో మార్పు వచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు,, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. 29-11-24 తేదీ నుండి 21.3.25 వరకు ఫారం-6 స్వీకరించబడిన దరఖాస్తులు 3676, ఫారం-7 నందు 1193 దరఖాస్తుల స్వీకరించబడినది, ఫారం-8 నందు 6938 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది అన్నారు. జిల్లాలో 14,12,177 మంది ఓటర్లు ఉన్నారని, పురుషులు 7,01,586 మంది ఓటర్లు, స్త్రీలు 7,10,527 మంది ఓటర్లు ట్రాన్స్ జెండర్ 64 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1576 మొత్తం పోలింగ్ స్టేషన్ల సంఖ్య ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యం లో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల తరలింపు, నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలన్నారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం నుంచి అన్ని నియోజకవర్గాల్లో బుత్ స్థాయి అధికారులను(బీ.ఎల్.ఓ)నియమించి, త్వరలో అందరికీ శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 800-1200 మంది ఓటర్ల ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి విభజించనున్నామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైనన్ని సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డీఆర్వో విజయ సారధి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్, టిడిపి పార్టీ ప్రతినిధులు అంజనప్ప, శ్రీనివాసులు, వెంకట నాయుడు, జనసేన అబ్దుల్ ఖాదర్, బిజెపి షేక్ ఓబులేష్, సిపిఎం, అంజి, బీఎస్పీ సుబ్బరాయుడు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెన్న అహోబిలం బంగారు నగల దోపిడీ యత్నం పై విచారణ



▸▸ మొదటి పేజీ తరువాయి

ఆదేశించినట్లు తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా తెలిపారు. ఆలయ అధికారి, సిబ్బందిని పూర్తిస్థాయిలో విచారించి, విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ అందించనున్నట్లు ఎస్ మహబూబ్ బాషా తెలిపారు.

# రైతు సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఉమా మహేశ్వరమ్మ



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలం వెస్ట్ నరసాపురం, ఆకులేడు రైతు సేవా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎపియఫ్ఆర్ రైతుల రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు. మండలంలోని కర్ణాటకంపల్లి, నరసాపురం, పెద్దజలాలపురం, సలకంచెరువు, బుడ్డేపల్లి,పెద్దమట్లగొంధి,నిదనవాడ గ్రామాలలో జాయింట్ ఎల్పీలు మినహా మిగిలిన భూములకు రైతు రిజిస్ట్రేషన్ అవుతోందని, వ్యవసాయ సిబ్బంది రైతు రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఓ అన్వేష్ కుమార్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు జీడిపల్లి వాసులకు పరిహారం

**- ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.131కోట్లు మంజూరు**

**- 657యూనిట్లకు లబ్ధి - తప్పిన ఊట నీటి ముప్పు**





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని జీడిపల్లి వాసులకు ఊటనీటి కష్టాలు తప్పనున్నాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంత్రి అయిన వెంటనే నిధులు మంజూరు చేయడంతో మంజూరైన సొమ్మును పంపిణీ దిశగా రెవెన్యూ అధికారులు తహసిల్దార్ షర్మిల ఆధ్వర్యంలో వివరాలు సేకరిస్తున్నారు. దశాబ్దం పైగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కేశవ్ పరిష్కరించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రిగా కేశవ్ బాధ్యతలు చేపట్టిన నెలలు తిరగకుండానే, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద జీడిపల్లి వాసులకు సమస్య పరిష్కరించేందుకు రూ.131 కోట్ల కోట్లు మంజూరు చేసి మాట నిలబెట్టుకున్నారు. నిబంధనలు ప్రకారము సర్వే చేసి 657 యూనిట్లు జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. యూనిటును ఒక కుటుంబంగా పరిగణలోకి తీసుకొని ఆ కుటుంబంలో 18 ఏళ్ల నిండిన వారికి అదనంగా ఒక్కొక్కరికి పది లక్షల పరిహారము అందించనున్నారు. లబ్ధి పొందిన 657 యూనిట్లు సంబంధించి వారి ఆధార్ కార్డులను, బ్యాంక్ ఖాతాలను, ఐఎస్ఎఫ్సి కోడ్ ను శుక్రవారం జీడిపల్లి గ్రామంలో తహసిల్దార్ షర్మిల ఆధ్వర్యంలో వీఆర్వోలు, వీఆర్ఏలు వివరాలు సేకరిస్తున్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలని మంత్రి నెరవేర్చడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సచివాలయ సిబ్బందికి కొత్త డివైజెస్ పంపిణీ



డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం అందించిన పెన్షన్ కు సంబంధించి కొత్త డివైస్ ను సచివాలయ సిబ్బందికి శుక్రవారం మండల అధికారులు పంపిణీ చేపట్టారు. సచివాల సిబ్బంది పెన్షన్లు ఇచ్చే క్రమంలో ఇబ్బంది ఉండడంతో ప్రభుత్వం గుర్తించి కొత్త డివైసెస్ను మండలంలో ఉండే ఆయా సచివాలయాల సిబ్బందికి డి ఎల్ డి వో నాగేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి దాస నాయక్, ఈ ఓ ఆర్ డి యోగానంద , పరిపాలన అధికారి బలరాం రావు , చేతుల మీదుగా సచివాల సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రామచంద్రా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల పరీక్ష జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎగ్జామినేషన్ సెంటర్లో విద్యార్థులు పరీక్షల రాస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు, విద్యార్థులకు గల సౌకర్యాలను చూసి సంతృప్తి వ్యక్తపరిచారు, పరీక్ష హాల్లో సీసీ కెమెరాలు, వెంటిలేషన్, ఫ్యాన్, త్రాగడానికి చల్లని నీరు, వైద్య సిబ్బంది, పోలీస్ భద్రత సిబ్బంది వారి విధులను పరిశీలించారు, మానసిక వికలాంగురాలు విద్యార్థి బదలు పరీక్ష రాస్తున్న 9వ తరగతి విద్యార్థి యొక్క వివరాలు యం ఈ ఓ ని అడిగి తెలుసుకున్నారు, మొత్తం పరీక్ష రాస్తున్న విద్యార్థులు 197 గాను 2 విద్యార్థులు గైర్హాజరు అయినారని మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, డిప్యూటీ తాసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్, ఎగ్జామినేషన్ చీఫ్ హిమేశ్వర్, పాల్గొన్నారు

# పీఎం పోషణ గ్రాంట్లు పంపిణీ

## ఎంఈఓ తిప్పేస్వామి



కుందుర్పి, మేజర్ న్యూస్ : పీఎం పోషణ్ లో భాగంగా కిచెన్ గార్డెన్, ఫార్మేషన్ లాంగ్వేజ్ ఫెస్టివల్ గ్రాంట్ లను కుందుర్పి మండల విద్యశాఖ అధికారి తిప్పేస్వామి శుక్రవారం అందిచారు. మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణంలో శుక్రవారం ఉదయం మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు నిధులు పంపిణీ చేశారు. పీఎం పోషణ్ లో భాగంగా కిచెన్ గార్డెన్ ఫార్మేషన్ చేయడానికి ప్రతి పాఠశాలకు ఐదురూపాయల చొప్పున 21 పాఠశాలకు రూ.105000లు లాంగ్వేజ్ ఫెస్టివల్ గ్రాంట్ కింద 14 ఉన్నత పాఠశాలకు 500 చొప్పున 7000 రూపాయలు, సైన్స్ అండ్ మ్యాథ్స్ క్లబ్ ఏర్పాటుకై 9హైస్కూల్స్, 10 యూపీ స్కూల్స్ 1000 రూపాయల చొప్పున 19వేల రూపాయలను మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి చేతుల మీదుగా సంబంధిత ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు.

వీటన్నింటికీ ఎక్స్పెండిచర్ ఓచర్లను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంకు తొందరగా చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది దాదావలి, నరసింహమూర్తి, మోహన్ బాబు, నర్సింహులు, మహేష్, అనిత అంజయ్య, పాల్గొన్నారు.

## 23న రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు...

### గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో సమావేశం...

### రామ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య



**అనంతపురం మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఆయుష్ డాక్టర్ల ఐక్యతను చాటుతూ ఒక గొప్ప వేదిక కావాలన్న సంకల్పంతో రాజకీయాలకు అతీతంగా అంకితభావంతో ప్రతి జిల్లాలో రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ కమిటీలు వేస్తున్నట్లు రామ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య తెలిపారు. ఈనెల 23వ తేదీ అనంతపురం మొదటి రోడ్డు గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆయుష్ లో ఉన్న సమస్యల గురించి, రాష్ట్ర ఆయుష్ మెడికల్ అసోసియేషన్ అజెండా, లక్ష్యాలను తెలియజేస్తూ.. సభ్యత్వం గురించి చర్చించడం జరుగుతుందన్నారు. లైఫ్, అన్యువల్ సభ్యత్వం తీసుకున్న వారి నుండి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. ఆయుష్ వైద్య విద్యార్థి మెడికోస్ నుండి విద్యార్థి విభాగ నాయకులను ఎన్నుకోవడం జరుగుతుందని, విధిగా ఆయుష్ మెడికోస్ పాల్గొనాలని కోరారు. ఆయుష్ డాక్టర్లందరూ ఈ సమావేశానికి హాజరై రాష్ట్రీయ మెడికల్ అసోసియేషన్లో సభ్యులుగా నాయకులుగా కొనసాగాలని తద్వారా రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ శక్తివంతమైన అసోసియేషన్ గా అభివృద్ధి చెందడానికి వైద్య విధానాలను మరింతగా ప్రజలకు దగ్గరయ్యే విధంగా ప్రధాన పాత్ర పోషించాలని డాక్టర్ పోగుల కుమారయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ సదరన్ స్టేట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిన నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, రాష్ట్ర ఉమెన్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎం శాంతి ప్రియ, డాక్టర్ బి.ఎన్ రజిత యాదవ్ పరిశీలకులుగా హాజరవుతారన్నారు.

### మసీదుల పరిశుభ్రతకు

## పయ్యావుల సోదరులు రూ.1 లక్ష 5వేల వితరణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు మసీదుల పరిశుభ్రతకు ఆర్థిక వితరణగా రూ. 1లక్ష5వేల నగదు సాయం అందజేయడం హర్షనీయమని పార్టీ మైనార్టీ నాయకులు రహంతుల్లా, చాభాల అల్లా భకష్, ఖలందర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో మసీదు నిర్వాహకులకు వారు నగదును అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని 7మసీదులకు ఒక్కొక్కటికి రూ. 15వేలు చొప్పున నగదును పయ్యావుల సోదరులు పంపినట్లు తెలిపారు. మసీదు పరిశుభ్రత ఖర్చుల నిర్వహణ కోసం నగదును సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ నాయకులు తెలిపారు. అనంతరం మసీదు ఇమాంలు పయ్యావుల సోదరుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి మసీదు పరిశుభ్రత ఖర్చుల కోసం పయ్యావుల సోదరులు విరాళం అందించడం చాలా హర్షించదగ్గ విషయం అని వారికి మైనార్టీల తరుపున ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ నాయకులు జమీల్, జెండా సలాం, తాజుద్దీన్, ముస్తూర్ బాషా తదితురులు పాల్గొన్నారు.

**నేడు ఇఫ్తార్ విందు :** నేడు పట్టణంలోని అన్ని మసీదుల ముస్లిం సోదరులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్లు తెదేపా మైనార్టీ విభాగం నాయకులు తెలిపారు.

## మత్స్య శాఖలో మాయలు..!

▸▸ మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ కు తన మొర వినిపించుకున్నాడు .



ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు అశోక్

మా తాతల కాలం నుంచి శింగనమలలో మా తండ్రి శ్రీనివాసులు నివాసం ఉంటున్నానీ, వృత్తి రీత్యా చేపల వేటకు వెళ్లి చేపలను పట్టి బయట విక్రయించి వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే శింగనమల చెరువులో గతం లో చెరువులో నీరు లేక ఎండిపోవడంతో పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళామనీ, పిల్లల చదువులకు ఇబ్బంది రావడంతో తిరిగి శింగనమలకు వచ్చి నివాసం ఉంటున్నామని. శింగనమల చెరువులో భాగస్తులుగా చేర్చుకోమని మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ వెంకట్ నారాయణను అడిగి రూ. 30000 లు డబ్బులు చెల్లించా మన్నారు. రూ. 30000 లు డబ్బులు తీసుకుని తర్వాత చెరువులోనికి చేపలు పట్టడానికి అర్హత లేదంటూ ఆధార్ కార్డు ఉన్నా పరిశీలించకుండా రూ. 30000 లు తనకు తిరిగి ఇచ్చాడనీ బాధితుడు శ్రీనివాసుల కుమారుడు అశోక్ ఆవేదన వ్యక్తం చేశాడు.. శింగనమల చెరువులో అనధికారికంగా 116 మందినీ భాగస్తులుగా చేర్చుకుని.. తనను మాత్రం భాగస్తునిగా చేర్చుకోలేదని. రెండు సంవత్సరాల నుంచి మత్స్య శాఖ కార్యాలయం చుట్టూ సొసైటీ నాయకుని చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా



డిడి శ్రీనివాస్ నాయక్)

తనకు చెరువులో చేపలు వేట, వృత్తి ఉపాధి కల్పించలేదని బెస్తకులానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు అశోక్ కన్నీటితో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు విన్నవించాడని తెలిసింది. అందుకు కలెక్టర్ సైతం స్పందించి న్యాయం చేస్తామని చెప్పినట్టు తెలిసింది. బాధితులు శ్రీనివాస్ కుమారుడు అశోక్ లకు సంబంధించి ఆధార్ కార్డులు చూపించడంతో శింగనమల చెరువు ప్రెసిడెంట్‌తో మాట్లాడి అశోక్‌ను భాగస్తునిగా చేర్చడానికి తోడ్పాటునందిస్తామని తెలిపారు. ఇలా ఈ ఒక్క చెరువే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు చెరువుల్లో అనధికారిక చేపల వేట కొనసాగుతుందని, ఆ శాఖలోని కొందరు అధికారులు కూడా చేయాల్సిన పని మానేసి అక్రమార్జనే ధ్యేయంగా చాపల వ్యాపారంలో పునీతులు అవుతున్నారని తెలిసింది. ఎవరా అధికారులు, ఎక్కడెక్కడ ఏ చెరువులో ఎంతెంత భాగస్వాములుగా మొత్తాలు వస్తున్నాయి, ఉన్నతాధికారికి నెలనెలా వారి నుండి అక్రమంగా అందుతున్న మొత్తం ఎంత, జాలర్లకు ఉపయోగపడుతున్న సంక్షేమ పథకాల్లో జరుగుతున్న తిరకాసులు తదితర మొత్తం వ్యవహారాలను అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మేజర్ న్యూస్ పాఠకులకు ఉన్నతంగా ఉన్నత అధికారులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

## పురంలో వ్యభిచారం నడిపిస్తున్న కానిస్టేబుల్...

### దాడులలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన కానిస్టేబుల్ పురుషోత్తం

### ఈ కేసులో ఇద్దరు మహిళలతో పాటు కానిస్టేబుల్ పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచిన పోలీసులు

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలో మోడల్ కాలనీ,లక్ష్మీపురం,టీచర్స్ కాలనీ, బోయపేట,వాల్మీకి సర్కిల్,చిన్న మార్కెట్,ప్రాంతాల్లో వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పురుషోత్తం పై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన పోలీసులు.గత కొంతకాలంగా పట్టణంలోని వ్యభిచార గృహాలపై కన్నేసి తద్వారా ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆశతో కానిస్టేబుల్ టార్గెట్ గా ఎంచుకున్నారు. వ్యభిచార గృహాలను నిర్వహిస్తున్న రన్న పక్క సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి గత రెండు రోజుల క్రితం ఇద్దరు మహిళలతో పాటు పురుషోత్తం అనే కానిస్టేబుల్ పట్టుబడ్డాడు వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా వ్యభిచార గృహాల్లో కానిస్టేబుల్ పాత్ర ఉందన్న విచారణలో వెల్లడి కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సమాచారం.

అంతేకాకుండా హిందూపురం ప్రాంతంలో పక్క రాష్ట్రాల నుంచి కియా, పారిశ్రామిక వాడలో పనిచేసే యువకులకు రాత్రి వేళల్లో యువతులను చూపించి రోజుకు లక్షలాది రూపాయలు క్యాష్ చేసుకుంటున్నట్లు తెలుస్తుంది .అయితే ఇదంతా గత ప్రభుత్వ పాలనలో కిందిస్థాయి పోలీసులు ఆడిందే ఆట



పాడిందే పాట అన్న విధంగా సాగింది. ఈ వ్యవహారం అంతా గతంలో పనిచేసిన కొంతమంది పోలీసులు నిర్వాహక మహిళలతో అక్రమ సంబంధం సాగించి ఆ మహిళలతో నే వ్యభిచారాన్ని నిర్వహించి క్యాస్ చేసుకున్నట్లు తెలుస్తుంది.

అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే హిందూపురం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టు వేయాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచించినట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా పోలీసులు గట్టి చర్యలు తీసుకొని డిఎస్పి మహేష్ పట్టణంలో ప్రత్యేకంగా ఉంచి ఇలాంటి వ్యవహారాల్లో ఎంతటివారినైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే గట్టి సంకల్పాన్ని ఎంచుకున్నారు. ఇందులో భాగంగానే గతంలో టూ టౌన్ లో పనిచేసిన కానిస్టేబుల్ పురుషోత్తం వ్యభిచార గృహంలో రెడ్ అండ్ రెడ్ గా పట్టుబడటం కలకలం రేపింది. అంతేకాకుండా గతంలో వన్ టౌన్‌లో పనిచేసిన మరో కానిస్టేబుల్ (యాదవ్)ప్రస్తుతం కదిరి ప్రాంతంలో పనిచేస్తున్నట్లు సమాచారం ఇతను కూడా వ్యభిచార గృహాల్లో మహిళతో పాటు రాత్రి వేళలో వ్యభిచార గృహాల్లో విచ్చలవిడిగా మద్యం సేవించి ఎంజాయ్ చేసినట్లు తెలుస్తుంది.

ఎల్లప్పుడూ కాలం ఇలానే ఉంటుందన్న వ్యభిచార గృహాలు నిర్వహించే మహిళల పట్ల మార్పు రాకపోవడంతో పోలీసులు సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది రెచ్చిపోతున్న వ్యభిచార గృహ నిర్వాహక మహిళలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది దీనిపై డిఎస్పి మహేష్ హిందూపురం పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలుస్తోంది.

## 27వ తేదీ జరుట్ల రామలింగేశ్వరుని హుండీ లెక్కింపు

### దేవాలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని జరుట్ల రాంపురంలో వెలసిన శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీలను లెక్కించనున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం హుండీ లెక్కింపు వివరాలను అంగదాల కృష్ణయ్య విలేకరులకు వెల్లడించారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తాదులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా స్వామికి భక్తులు హుండీలో సమర్పించిన నగదు కానుకలను 2025 మార్చి 27వ తేదీ, (గురువారం) లెక్కించనున్నట్లు ఆలయాధికారి చెప్పారు. ఉదయం 11 గంటలకు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామ పెద్దలు, అర్చకుల సమక్షంలో స్వామి వారి హుండీలను తెరచి లెక్కించనున్నట్లు తెలిపారు. భక్తులు, గ్రామ పెద్దలు హుండీ లెక్కింపులో పాల్గొనాలని, లెక్కింపులో పాల్గొనే భక్తులు పంచే, పై పంచే ధరించి పాల్గొనాలని దేవాలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య సూచించారు.



## కేకే అగ్రహారం రోడ్డు నిర్మాణ పనులకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని కె.కె. అగ్రహారం గ్రామానికి రోడ్లు ఏర్పాటు కు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్,రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి చేయగా, వెంటనే నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వాతంత్ర్య సమరంలో పప్పూరు రామాచార్యుల సేవలు చిరస్మరణీయం

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారత స్వాతంత్ర్య సమరంలో చిరస్మరణీయ పాత్ర పోషించిన పప్పూరు రామాచార్యులు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.పప్పూరు రామాచార్యులు 53వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి మేయర్ మహమ్మద్ వసీం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా, సింహాచలం దేవస్థాన బోర్డు మెంబరుగా పప్పూరు రామాచార్యులు చేసిన సేవలు మరువలేనివన్నారు.అంతేకాకుండా స్వాతంత్ర ఉద్యమంలో శ్రీ బాగ్ ఒడంబడిక లో ఒక పోరాట యోధుడిగా,సాధన పత్రిక స్థాపకుడిగా శ్రీ పప్పూరు రామాచార్యులు సేవలు అందించారన్నారు.ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలాపురం శ్రీకాంత్, ఆచార్య శ్రీ బాల సుబ్రహ్మణ్యం, నాగ లింగయ్య, నాగేంద్ర, పూజారి వీరన్న పాల్గొన్నారు.

## ఆదరణ-3 పథకం బీసీలకు వరం

### - పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :బీసీలకు ఆదరణ-3 పథకం వరమని ఏపి పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు తెలిపారు.శుక్రవారం జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో ఈడీ సుబ్రమణ్యం ను కలిసి చేనేతలకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లలో మరమగ్గాలు, చేతి మగ్గాలు సొంతంగా ఏర్పాటుకు కృషి చేయాలని లక్ష్మీ నరసింహులు కోరారు.నేతన్నలు నేసిన దుస్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కృషితో ఉచిత విద్యుత్తు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పుట్టా ఎర్రిస్వామి,దేవరకొండ నరసింహులు, జానపాటి సత్యనారాయణ, రామాంజనేయులు, పామిశెట్టి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 35 వార్డు లో ఉన్న ఎర్రగుంటపల్లి గ్రామం ( ఎన్జీవో కాలనీ బ్యాక్ సైడ్) లో సుధాకర్ నాయుడు వేసవి కాలంలో ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రాక సందర్భంగా నిర్వాహకులు తోపాటు గ్రామస్తులు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు ఇన్చార్జి కొయ్య రాజేంద్ర నాయుడు,కౌన్సి లర్ రంగారెడ్డి , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొమ్మినేని గంగయ్య నాయుడు, మందాల గోపాల్, ఏసిపి చౌదరి, గుత్తా గోపాల్ నాయుడు, తెలుగు యువత శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ సేకరించడంలో ఆదర్శంగా బొందలవాడ గ్రామ పంచాయితీ అధికారులు

నార్పల,మేజర్ న్యూస్ :ఇంటి అవసరాల్లో వినియోగించే సింగిల్ యూస్ కవర్లను సులువుగా సేకరించడానికి నార్పల మండలం బొందలవాడ గ్రామ పంచాయితీ వినూత్నంగా ఆలోచించింది.ప్రతి ఇంట్లో వాడే నూనె ప్యాకెట్లు పాల కవర్లు కిరాణా సామాగ్రి కవర్లు షాపులు చిప్స్ కవర్లు లాంటివి కనీసం 10 నుంచి 20 ప్లాస్టిక్ కవర్లు వాడుతుంటారు. వాడిన అనంతరం వాటిని రోడ్లలో వేయడం వలన పశువులు తినడం డ్రైనేజీ కాలువల్లో అడ్డుపడడం భూమిలో కలిసిపోకపోవడం వలన చాలా అనర్థాలు ఉంటాయి. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆ గ్రామంలోని బడి పిల్లలకు టీచర్ల సహకారంతో అవగాహన కల్పించి, వారి ఇండ్లలో రోజువారి వాడే కవర్లను వాటర్ బాటిల్లలో నింపి మూత పెట్టి పంచాయతీ వారికి అందించాలని, అలా తెచ్చిన పిల్లలకి మంచి బహుమతులు అందిస్తామని చెప్పడంతో పిల్లలందరూ వారి ఇంట్లో వాడే ఏ చిన్న కవరు వదలకుండా బాటిళ్లలో నింపి తీసుకొచ్చి పంచాయతీ అధికారులకు అందించారు. గ్రామ పరిశుభ్రతకు పాటుబడుతున్న పంచాయితీ సెక్రటరీ, సచివాలయ సిబ్బందిని సర్పంచ్ ఆలం శిరీషా వెంకట నరసనాయుడు అభినందించారు.



## తీగలాగారు.. డొంక కదిలేనా...

# ఆపరేషన్ గరుడ సక్సెస్ అయ్యేనా..

### - సిఫార్సులతో సరిపెడతారా చర్యలు తీసుకుంటారా..?

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఔషధ ఏజెన్సీలు.. షాపులలో బాహాటంగానే దొరుకుతున్న మత్తుమందులు, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్న యాంటీబయటిక్స్, ఇతర నిషేధిత మందులు డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపేందుకు ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం అనంతపురం, సత్య సాయి జిల్లాలోని ఏడు మెడికల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతపురం ప్రాంతీయ నిఘా అమలు అధికారి ప్రసాద్, వారి సిబ్బంది, ఔషధ నియంత్రణ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు ఈగల్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ దాడులలో నాలుగు షాపులలో లోపాలను గుర్తించారు. హిందూపురంలో కాలం చెల్లిన ఔష ధాలు ఉన్నట్లు గుర్తించగా.. నాలుగు షాపులలో ఎన్ ఆర్ ఎక్స్ మత్తు మందులు అలాగే అమ్మకాలలో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు.





### ఆపరేషన్ గరుడ సక్సెస్ అవుతుందా..?

ఆపరేషన్ గరుడ సక్సెస్ అవుతుందా అన్న చర్చ సర్వత్ర జరుగుతోంది. మెడికల్ మాఫియాలో ప్రధాన భూమిక పోషిస్తున్న మెడికల్ షాపుల వ్యవహారం ఇప్పుడు రచ్చ రచ్చ అవుతోంది. మత్తుమందుల విక్రయాలు, డోస్ను మించిన యాంటీబయటిక్ అమ్మకాలు, కాలం చెల్లిన మందుల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మందుల షాపులు అనేకం ఉన్నాయి. పైకి కనిపించేది ఒకటి.. లోపల జరుగుతున్నది మరొకటి. మెడికల్ షాపుల చీకటి కోణాన్ని బహిర్గతం చేయాల్సిన ఆపరేషన్ గరుడ కేవలం చర్యలు తీసుకోవాలని ఔషధ నియంత్రణ అధికారులకు సిఫార్సులకు మాత్రమే పరిమితం అవుతుందా..? లేక కఠిన చర్యలు తీసుకుని ప్రజారోగ్యాన్ని కాపాడుతుందా..? వెయిట్ అండ్ సి.

# యువకుడి హత్య కేసులో నలుగురు అరెస్టు



హిందూపురం మేజర్ న్యూస్ :- రూరల్ మండల పరిధిలోని మలుగూరు చెరువు కట్ట కింద సద్దాం బేగ్ అనే యువకుడిని హత్య చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. ఈ సందర్భంగా హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐలు జనార్దన్, ఆంజనేయులు,అబ్దుల్ కరీం,ఎస్సై శ్రీధర్ తో కలిసి డి.ఎస్.పి మహేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం పట్టణానికి చెందిన షేక్ మహమ్మద్ షఫీ భార్య రేష్మ అలియాస్ అయేషా తో సద్దాం అనే యువకుడు అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అనుమానించినట్లు తెలిపారు. హత్యకు రెండు రోజుల ముందు సద్దాం బేగ్, ప్రధాన నిందితుడు షేక్ మహమ్మద్ షఫీ గొడవపడ్డారని ఈ విషయం పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అయితే సద్దాం బేగ్ ను చంపితే తాము ప్రశాంతంగా ఉంటామని నిర్ణయించుకున్న ప్రధాన నిందితుడు షేక్ మహమ్మద్ షఫీ ఈనెల 17 న రాత్రి వేళలో షేక్ మొహమ్మద్ షఫీ మరో ముగ్గురి సహాయంతో సద్దాం బేగ్ ను ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లి మలుగూరు చెరువు కట్ట కింద సద్దాం బేగ్ ను వేట కొడవలి తో నరికి అతి దారుణంగా హత్య చేసినట్లు డీఎస్పీ తెలిపారు. మృత్తిడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు డిఎస్పి తెలిపారు.

## పంచాయతీ స్థలంలో హాస్టల్ భవన నిర్మాణం సరికాదు

### - సర్పంచ్ సంధ్య

చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పంచాయతీ స్థలంలో హాస్టల్ భవన నిర్మాణం చేపట్టడం సరికాదని సర్పంచ్ సంధ్య పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథ్ కు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని మార్కెట్ స్థలంలో హాస్టల్ భవన నిర్మాణం ఆపాలని ఆ భవన నిర్మాణం చేపడితే కూరగాయల మార్కెట్ ఎక్కడ నిర్వహించాలన్నారు. మండల కేంద్రంలో మేజర్ పంచాయతీ కావడంతో రైతులు వివిధ గ్రామాల నుంచి కూరగాయలు తీసుకువచ్చి ప్రతి శనివారం అమ్ముకుంటూ పలువురు కొనుగోలు చేస్తూ జీవనం సాగిస్తున్నారని, అంతేగాక అక్కడ మార్కెట్ లేకపోతే రైతులు, ఆటో కార్మికులు, దుకాణదారులు ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ మార్కెట్ స్థలాన్ని వేలంపాట వేయించి వచ్చిన ఆదాయాన్ని కార్మికుల జీవితాలు వెళ్లిస్తున్నామని, వారి పొట్ట కొట్టకండన్నారు. దీంతో పంచాయతీ ఆదాయం కుంటుబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై మునీర్ అహ్మద్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారుల కు సర్ది చెప్పి పంపారు. వీరికి మద్దతుగా సిపిఎం నాయకులు నిలిచారు.



## రికార్డు స్థాయిలో వారపు సంత వేలం

### - రూ.12.26 లక్షలకు సొంతం చేసుకున్న ఉత్తమ నాయుడు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారపు సంత, పశువుల విక్రేతల నుండి, దుకాణదారుల నుండి రుసుము వసూలు చేయడానికి స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వేలం పోటీలో ఉత్తమ నాయుడు అనే వ్యక్తి రికార్డు స్థాయిలో 12 లక్షల 26 వేల రూపాయలు వేలం పాడి సొంతం చేసుకున్నారు. ఈ వేలంలో సుమారు 12 మంది పోటీదారులు పాల్గొనగా, గతంలో ఎప్పుడూ లేని స్థాయి లో 12 లక్షల ఇరవై ఆరువేలకు సొంతం చేసుకోవడం గమనార్హం. గత సంవత్సరం రూ.7.26 లక్షలకు వేలం పొందగా ఈ సంవత్సరం పోటా పోటీగా జరిగిన వేలం లో సుమారు రెండు రెట్లు అదనంగా పల కదం జరిగింది. పంచాయతీకి ప్రత్యేక ఆదాయ వనరుగా ఉన్న వారసంతో వేలం ద్వారా 12 లక్షల ఇరవై ఆరు వేల రూపాయలు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్ డి దివాకర్, పంచాయతీ సెక్రెటరీ మంజుల, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు, టీడీపీ మండల కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, తుమ్మల సూరి, బాబి, నారాయణస్వామి, పాల్గొన్నారు.



## యల్లనూరు నూతన ఎస్సైగా రామాంజనేయరెడ్డి



యల్లనూరు,మేజర్ న్యూస్ : యల్లనూరు మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా రామాంజనేయరెడ్డి తన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యల్లనూరు మండల వ్యాప్తంగా శాంతి,భద్రత పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని తెలియజేశారు.యల్లనూరు మండల ప్రజలు ఎటువంటి సమస్యలున్న తమని నిర్భయంగా కలిసి వారి సమస్యలు విన్నవించుకోవచ్చని తెలియజేశారు.

## టెన్త్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సీఐ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న టెన్త్ పబ్లిక్ పరీక్షా కేంద్రాలను శింగనమల సీఐ కౌలుట్లయ్య తనిఖీ చేశారు.జెడ్పీహెచ్ స్కూల్ ,ప్రభుత్వ జూనియర్ కళాశాల,కెజిబివి పాఠశాలల వద్ద పది పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు ,ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలియజేశారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్,ప్రింటింగ్ సెంటర్లు మూసివేయించామని తెలిపారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చితంబరయ్య,సిబ్బంది రాజేష్ , అంజనేయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామ వాసులు కుటుంబ కలహాల తో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన లో తల్లి, కుమారుడు మరణించగా కూతురు రాహిత్య తీవ్ర అనారోగ్య పాలై బెంగళూరు లో మెరుగైన వైద్యం పొందారు. రాహిత్య ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా, ప్రత్యేక చొరవతో సి.యం.ఆర్.ఎఫ్. కింద సహాయం చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి , ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరారు. వెంటనే స్పందించి ,సి.యం.ఆర్.ఎఫ్. కింద సహాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కృతజ్ఞతలు తెలిపారు.

## బస్సు నుండి జారిపోయిన పోస్టల్ పార్సిల్

### - అధికారులకు తిరిగి అప్పగించిన ఎస్ డి ఇన్ఫ్రా సిబ్బంది



బత్తలపల్లి: మేజర్ న్యూస్ : జాతీయ రహదారిలో ఆర్టీసీ బస్సు నుండి పోస్టల్ పార్సిల్ జారిపోయి రోడ్డు సమీపంలో పడిపోయిన సంఘటన బత్తలపల్లిలో చోటుచేసుకుంది. ఈ పార్సిల్ రూ. 17వేలు విలువకు పైగా ఉంటుందని అంచనా ఈ సంఘటన వివరాల్లోకి వెళితే, బస్సు ప్రయాణిస్తుండగా గాలికి పార్సిల్ కిందపడిపోయింది. ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఎస్ డి ఇన్ఫ్రా సిబ్బంది దీనిని గమనించి వెంటనే స్పందించారు. పార్సిల్ను తెరిచి చూడగా అది పోస్టల్ పార్సిల్ అని తెలిసింది. వెంటనే పార్సిల్ పై ఉన్న నెంబర్లకు సంప్రదించి సమాచారం అందించారు. ధర్మవరం పోస్టాఫీసు సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పార్సిల్ను స్వీకరించారు. ఈ సందర్భంగా పోస్టాఫీసు సిబ్బంది మాట్లాడుతూ, ఎస్ డి ఇన్ఫ్రా సిబ్బంది చూపిన నిజాయితీ , బాధ్యతలను కొనియాడారు. వారి సకాలంలో స్పందన మరియు సహకారంతోనే పార్సిల్ సురక్షితంగా తిరిగి చేరిందని అన్నారు.ఎస్ డి ఇన్ఫ్రా సిబ్బంది మాట్లాడుతూ, ఇది తమ కర్తవ్యమని, ప్రజల ఆస్తులను కాపాడటం తమ బాధ్యత అని అన్నారు. ఈ సంఘటన స్థానికంగా ప్రజలందరిలో నిజాయితీ , మానవత్వం పట్ల విశ్వాసాన్ని పెంచింది.

## కూడేరు ప్రత్యేక తహశీల్దార్ అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న రిలీవ్



కూడేరు మేజర్ న్యూస్:కూడేరు మండల తాసిల్దారుగా నాలుగ వారాలు పాటు నియమితులైన అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయం నందు రిలీవయ్యారు, ఈ సందర్భంగా ఇంచార్జ మండల తహశీల్దార్ మహబూబ్ బాషా, డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, కార్యాలయ సిబ్బంది, పూల హారాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా ఆమె విధి నిర్వహణ లో సహకరించిన కార్యాల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు . ప్రజా సమస్య పరిష్కార వేదికలో త మ దృష్టికి వచ్చిన మండలంలోని కొన్ని సమస్యల అర్జీ దారులతో ప్రత్యేకంగా కలసి, వారి సమస్యల పైన రైతులనుపిలిచి మాట్లాడి సమస్యలను పరిష్కరించడం జరిగినది, నేను ఇక్కడ తాసిల్దారుగా రిలీవ్ అయిన ప్రజల సమస్యలనుపరిష్కరిస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలోఇంచార్ తాసిల్దార్ మహబూబ్బాషా, డిప్యూటీ తాసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, సి ఎస్ డి టి లక్ష్మీదేవి,గ్రామ పరిపాలన అధికారులు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల కళను సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### - మాదిగ జాతి ఉన్నంతవరకు చంద్రబాబు వెంటే ఉంటాం -జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు హర్షం



**ధర్మవరం మేజర్ న్యూస్:** గత 30 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేసినా సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మిత్తి గొల్ల వరదరాజులు పేర్కొన్నారు. శాసనసభ, శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరదరాజులు మాట్లాడారు. అసెంబ్లీలో వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష కు వారు కృతజ్ఞతలు తెలిపారు. దళితులకు న్యాయం చేయాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అన్నది మరోసారి రుజువైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరగడం సంతోషంగా ఉందన్నారు. అందులోనూ మాదిగలకు 6.5% రిజర్వేషన్ కల్పించడం చాలా సంతోషంగా ఉందని వారు వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణతో మిగిలిన ఉపకులాలకు ఎలాంటి నష్టం ఉండబోదని రాష్ట్రాన్ని యూనిట్ గా చేసుకున్న నేపథ్యంలో అందరికీ తగిన న్యాయం జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. వర్గీకరణ అంశం ఎలాంటి ఆలస్యం లేకుండా అసెంబ్లీలో ఆమోదించడం చాలా సంతోషకరమన్నారు. మా మాదిగలంతా జీవితం అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంట నడుస్తామని వారు స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిసిన వాల్మీకులు



రామగిరి మేజర్ న్యూస్: ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశం లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ మా చిరకాల స్వప్నం అయిన ఎస్ టి అంశం గురించి మాట్లాడడం జరిగింది అందులో భాగంగా మాకు గత 65 సంవత్సరాలుగా జరిగిన అన్యాయం గురించి రాష్ట్రం లో ఉన్న మా కులం రిజర్వేషన్ వ్యత్యాసాలు గురించి మా కష్టాలను దగ్గరగా చూసిన మీరు మా జాతి గురించి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి మాట లో మాకు న్యాయం చేయాలనే మాట్లాడడం చాలా సంతోషం గా ఉంది అని రామగిరి మండల వాల్మీకి కులస్తులు తరుపున సంతోషాన్ని వ్యక్తం చేస్తూ. పరిటాల సునీతమ్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మా జాతి లో ఎంతో మంది పెద్దలు ఎన్నో రకాలుగా గత 65 సంవత్సరాలకు పైగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు కానీ ఫలితం రావడం లేదు గతం లో టిడిపి ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు అసెంబ్లీలో మా ఎస్ టి బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపించిన ఘనత కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రామగిరి మండల వాల్మీకులు బండి రామాంజనేయులు, బండి మధుసూదన్ , టైలర్ నరసింహుల్ను, మనేరు ఓబులపతి, కంచి కుంట బాబు , బాసి రామాంజనేయులు, డిష్ రామాంజ నేయులు, జయప్రకాష్, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థికి అస్వస్థత



కొత్తచెరువు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థి అస్వస్థతకు గురయ్యాడు శుక్రవారం ఉదయం కేసాపురం గ్రామం నుంచి వచ్చిన జగన్ అనే పదవ తరగతి విద్యార్థి ఎగ్జామ్ హాల్లో ఇంగ్లీష్ పరీక్ష రాస్తున్నాడు. ఉన్నట్లుండి చాతీలో విపరీతమైన నొప్పి మొదలవడంతో కింద పడిపోవడం జరిగింది విద్యార్థిని గమనించిన ఉపాధ్యాయులు, విద్యార్థిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించి చికిత్స అందిస్తున్నారు.

## 10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఆయా పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం, పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.



## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిదాం



గోరంట్ల, మేజర్ న్యూస్ : మన జీవితంలో నిత్య భాగమై మనపాలిటీ మృత్యుగామారిన ప్లాస్టిక్ నిర్మించిన ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిదాం అని అధికారులు సూచించారు. రాష్ట్ర మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోరంట్ల గ్రామపంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీగా మార్చే ప్రయత్నంలో భాగంగా ప్రతి వ్యాపార అంగళ్ళను, హొటల్ లను తిరుగుతూ ప్లాస్టిక్ వాడకం వాళ్ళ కలిగే నష్టాలు గురించి తెలిపారు. సోమవారం నుండి అమ్మకూడదు వినియోగించకూడదని అందరికీ గట్టిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ప్రతి షాపుకు 5000 రూపాయలు మొదటి జరిమానగా రెండవ జరిమానంగా 10,000 రూపాయలను విధించడం జరుగుతుంది అని అందరికీ తెలియజేశారు. ఆటోలో ప్రతి రోజు మైక్ ద్వారా ప్రచారం కూడా చేయబోతున్నాము. అలాగే హోర్డింగ్ ని కూడా ఏర్పాటు చేయబోతున్నాము. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్ర కుమార్ తో పాటు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కే.హెచ్ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మిం టన్ పోటీలకు ధర్మవరం పట్టణంలోని కే.హెచ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన యస్.షమీమ్ (బి.ఏ) ప్రథమ సంవత్సరం ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బి.ఆనంద్ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్కే యూనివర్సిటీ నిర్వహించినటువంటి ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపిక అయింది అని తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థిని తమిళనాడు అలగప్ప యూనివర్సిటీ లో ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభమయ్యేటువంటి అల్ ఇండియా పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు అని తెలిపారు. విద్యార్థిని యస్.షమీమ్ కు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు అందరూ కలిసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముదిగుబ్బ ఎంపీపీ భూ కబ్జాపై ఫిర్యాదు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :ముదిగుబ్బ మండలం ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ ముదిగుబ్బ మండలం లోని దొరిగల్లు రెవిన్యూ గ్రామ అడవి బ్రాహ్మణపల్లి తండా కి చెందిన గిరిజనులకు సంబంధించిన 100 ఎకరాల పైబడి భూములను కబ్జా చేసుకుని రెవెన్యూ, ఆన్లైన్లో నమోదు చేసుకోవడంపై బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి నూకల మధుకర్ జి ప్రియా చేసినట్లు శ్రీనివాస్ నాయక్, కృష్ణా నాయక్,అమర్, అంజి, సజు, బాలు, రవీంద్ర, రైతులు తెలిపారు. ఎంపీపీ గా ఉంటూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాల్సిన ప్రజా ప్రతినిధి ఇలాంటి అన్యాయానికి పాల్పడడం తగదన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించడం వల్ల బిజెపిపార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని పీడిత వర్గాలు పార్టీకి దూరమవుతారని ఆయనకు విన్నవించినట్టు పేర్కొన్నారు. ఎంపీపీ భూ కబ్జా విషయం ఇప్పటికే ముఖ్యమంత్రి కి, రెవెన్యూ శాఖ మంత్రి కి



జిల్లా కలెక్టర్, ఆర్డీవోల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వారు సైతం విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. గిరిజనులకు అండగా నిలవాలని ఆయనను కోరినట్లు వివరించారు. అధికారుల నుంచి నివేదిక వచ్చాక మంత్రి సత్య కుమార్ తో మాట్లాడి ఎంపీపీ పై పార్టీ పరంగా క్రమశిక్షణ ఆచార్యులు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు.

## ఇలాగే ఉండాలి మన స్నేహం కలకాలం : మందకృష్ణతో ఎమ్మెస్ రాజు



మడకశిర మేజర్ న్యూస్:అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం లభించిన శుభ సందర్భంలో విజయవాడ లోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణను సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆనందంతో అలింగనం చేసుకొని..ఇలానే ఉండాలి మన స్నేహం కలకాలం అంటూ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ శుభ సందర్భంలో కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి నామాలతో రూపొందినటువంటి శాలువాను కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు అనంతరం మందకృష్ణకు ఎమ్మెస్ రాజు అభివందనం తెలియజేస్తూ ఎప్పటినుంచో కలగానే మిగిలిపోయిన కార్యాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తోనే సాధ్యమైందని తెలియపరుస్తూ చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు ఘన స్వాగతం..



మడకశిర మేజర్ న్యూస్:సి,,కొడిగేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రవి కూతురు నామకరణానికి విచ్చేసిన తెదేపా మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న.తనయుడు సునీల్ కు సి,కొడిగేపల్లి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం,ఈరన్న,సునీల్,తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు నామకరణం తదితర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తాం..

### - మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద

పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఇంటి, నీటి పన్నులు, డ్రైనేజీ పన్నులు దాదాపు నాలుగు కోట్ల రూపాయలు వసూలు కావాల్సి ఉందని, పన్నులు చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహులు పేర్కొన్నారు. అందుకు సంబంధించి శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పలు అపార్టుమెంట్స్, కమర్షియల్ షాపులు సందర్శించి ఇంటి పన్నులతో పాటు నీటి , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పన్నులు చెల్లించాలని సూచించారు. ఈనెల చివరి లోపు దాదాపు నాలుగు కోట్ల రూపాయలు వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని, కొందరు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందని అలాంటి వారిని గుర్తించి ఇప్పటికే నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. పన్నులు చెల్లించని వారి యొక్క గృహాలకు నీటి కనెక్షన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు నిలిపివేశామన్నారు. ఈనెల చివరిలోపు పన్నులు చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు.

## 26న సుంకం వసూళ్ల బహిరంగ వేలంపాట

### - కమిషనర్ రంగస్వామి



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ యార్డ్,పార్కింగ్ గురువారం రోజు జరిగే వారపు సంత దినసరి కూరగాయల మార్కెట్ కు సంబంధించిన సుంకం వసూళ్ల కు గాను19 న నిర్వహించిన బహిరంగ వేలమునకు ఎవరు వేలంపాటలో పాల్గొనకపోవడంతో మార్చి. 26,న11,గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహించబడును ఆసక్తి గల కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసిందిగా..మడకశిర పట్టణ మున్సిపల్ కమిషనర్ రంగస్వామి తెలియజేశారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేద కుటుంబాలకు ఆర్థిక సాయం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పేమనకుంటపల్లి తండాకు చెందిన తిప్పేంద్ర నాయక్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శుక్రవారం అదే తండాకు చెందిన పది మంది పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్క కుటుంబానికి ఐదు వేలు రూపాయల చొప్పున మొత్తం రూ. 50 వేలు సాయం అందజేశారు. అంతేగాక, తన స్వగ్రామంలో నూతనంగా నిర్మించిన మారెమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. తిప్పేంద్ర నాయక్ చేసిన ఈ సాయానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇదే విధంగా సమాజ సేవలో ఉన్న పేద కుటుంబాలకు చెందిన వారికి ఆర్థిక సాయం అందించేందుకు ఆ దేవుని ఆకాంక్షిస్తున్న ట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా తిప్పేంద్ర నాయక్ మాట్లాడుతూ" తన తల్లి దండ్రులు ఎప్పుడు ఇతరులకు సహాయపడాలని అభిప్రాయం పడేవారని వారి స్ఫూర్తితోనే ఈ చిన్న కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయాన్ని అంది స్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొని మంచి కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలకు అందుబాటులో లేని గ్రామపంచాయితీ కార్యదర్శి

పరిగి మేజర్ న్యూస్: గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి సమగ్ర సమాచారం సేకరించి ప్రజాప్రతినిధులకు అందజేయడానికి, ప్రజలకూ, ప్రభుత్వానికీ వారధిగా ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉండాల్సిన అవసరాన్నీ గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయితీకి ఒక గ్రామ పంచాయితీ కార్యదర్శి పదవిని కేటాయించింది. జి.ఒ నెం 369 : పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ (మండల్-2) 2002-01-01 నుంచి అమలులోకి తెచ్చింది.పరిగి మండలం పైడేటీ సచివాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంజప్ప శుక్రవారం విధులకు గైహాజరయ్యారు. ఉన్నత అధికారులకు కూడా సెలవు తీసుకొన్న విషయం కూడా తెలుపలేదు. వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వెళ్లినా గ్రామస్తులకు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. సచివాలయ సిబ్బందితో గొడవలు రావటంతో సచివాలయం పక్కనే




ఉన్న కట్టమీద కూర్చొని సేవలు అందిస్తున్నారు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. పైడేటీలో పైప్ లైన్ లీకేజీ సమస్యలు అస్తవ్యస్తంగా పారిశుధ్య0 హైస్కూల్ దగ్గర చెత్తాచెదారంతో నిండిపోయిన ప్లాస్టిక్ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి అని గ్రామస్తులు తెలియజేశారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకి అసెంబ్లీలో వ్యతిరేకంగా తీర్మానం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

### - ఏపీ ప్రభుత్వం కూడా బిల్లును వ్యతిరేకించాలి

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కె ఎస్ షానవాజ్



కదిరి, మేజర్ న్యూస్ : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ ను పార్లమెంటులో ఆమోదింపజేసి అమల్లోకి తీసుకురావాలని తీవ్రంగా ప్రయత్నిస్తోందని, బిల్లును వ్యతిరేకిస్తూ కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కేఎస్ షానవాజ్ కర్ణాటక ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. వక్ఫ్ బోర్డు బిల్లు పిల్లలు వ్యతిరేకించడం వల్ల ప్రజాస్వామ్యాన్ని బ్రతికించడం మంచి పరిణామంగా ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం అసెంబ్లీలో బిల్లుకు వ్యతిరేకంగా తీర్మానం చేసి పార్లమెంట్ లో కూడా బిల్లును వ్యతిరేకించి ముస్లింల పట్ల చిత్తశుద్ధి గల ముఖ్య మంత్రిగా నిరూపించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## విశ్వకర్మ లబ్ధిదారులకు పనిముట్లు పంపిణీ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకం లో భాగంగా శుక్రవారం మండలం లోని తాపీ మేస్త్రీలకు పనిముట్లను శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. స్థానిక తపాలా కార్యాలయం వద్ద 66 మంది తాపీమేస్త్రీ లకు వారి సంబంధించిన పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సున్నం పల్లి రంగారెడ్డి, అశ్వర్థప్ప, మేకల వెంకటరమణ, ఆకు తోటి పల్లి కిష్టప్ప, ఆది నారాయణ, వేమారెడ్డి పల్లి సురేష్, పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు మంజూరు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మరాలపల్లిలో 100 మీటర్ల సిమెంట్ రోడ్డు అవసరమని గుర్తించామని ఎంపీడీవో పూల రెడ్డెప్ప తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ మండల పర్యటన చేపట్టినప్పుడు మరాలపల్లి గ్రామస్తులు సిమెంట్ రోడ్డు అవసరమని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దీనిపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదేశానుసారం గ్రామానికి వెళ్లిన ఎంపీడీవో 100 మీటర్ల సిమెంట్ రోడ్డు అవసరమని గుర్తించామన్నారు. నివేదికను తయా రుచేసి పై అధికా రులకు పంపుతున్నట్టు తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్య అయిన సిమెంట్ రోడ్డును చేపడుతున్నందుకు గ్రామస్తులు కూటమి ప్రభుత్వం తో పాటు శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండలం బడవాండ్లపల్లి క్రాస్ వద్ద అక్రమ మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు. శుక్రవారము చారుపల్లికి చెందిన షేక్ బాబా ఫక్రుద్దీన్ ఆంధ్ర అక్రమ మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఆయన నుంచి 12 బాటిల్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితున్ని బైండోవర్ చేయనునట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ నాగభూషణం, ఎక్సైజ్ సిబ్బంది నరసింహారెడ్డి, మురళీకృష్ణ, కుమారి పాల్గొన్నారన్నారు.



# శక్తి మొబైల్ యాప్.. ఆపద వేళల్లో మహిళలకు సేఫ్

## - మహిళలు ఈ శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి - జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించి అమలు చేస్తున్న శక్తి మొబైల్ యాప్ ను ప్రతి మహిళ తమ మొబైల్ ఫోనులో డౌన్లోడు చేసుకొని తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఆపద సమయాలలో మహిళలకు ఈ యాప్ కుటుంబ సభ్యుల్లా ఎంతో సహాయపడు తుందన్నారు. ఆపద వేళల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు పోలీసుల సేవలను సులువుగా పొందేందుకు... వారికి అవసరమైన రక్షణ చట్టాలను, పోలీసు స్టేషను ఫోను నంబర్లు, మొబైల్ యాప్ నుండే ఫిర్యాదు చేసే అవకాశం, నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను శక్తి మొబైల్ యాప్లో నిక్షిప్తం చేసి, మొబైల్ యాప్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని జిల్లా ఎస్పీ అన్నారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే వారు సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకొనే వరకు వారి ప్రయాణంపైపోలీసుశాఖ నిఘా పెడుతుందన్నారు. మహిళలు, విద్యార్థినులు తాము ఆపదలో ఉన్నామని భావిస్తే యాప్లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేయాల న్నారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లులో వేచి ఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, సమీపంలోని పోలీసు స్టేషన్లు ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఏదైనా తమకు ఎదురైన సమస్యలుపై ఫిర్యాదు చేయాలనుకుంటే పోలీసు స్టేషన్ కే వెళ్లాల్సిన అవసరం లేదని... ఈ యాప్ లో ఫిర్యాదు చేస్తే చాలు సకాలంలో పోలీసు సేవలు అందుతాయన్నారు.శక్తి బృందాలు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, ఆర్టీసి కాంప్లెక్సులు, రైల్వేస్టేషన్లు, ముఖ్య కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ బృందాలకు ఎస్ఐలు నాయకత్వం వహిస్తున్నారని, శక్తి టీమ్స్ మఫ్టీలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల అవగాహన చేస్తున్నారన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆక్సిజన్ లీక్

## - పట్టించుకోని అధికార యంత్రాంగం - రోజు అర్ధటన్ను గ్యాస్ లీకేజ్

## - రోజు పర్యవేక్షించిన నిర్లక్ష్యం - కళ్లు మూసుకొని వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పేద ప్రజల ప్రాణాలంటే కనీసం ఆ అధికారులకు లెక్కలేని తనంతో వ్యవహరిస్తున్నారు. విధులలో నిర్లక్ష్యం మరోసారి కొట్టొచ్చినట్లు కనపడింది. ప్రతిరోజు ఆయా ఉన్నతాధికారులు పర్యవేక్షణలు కేవలం తూతూ మంత్రంగా చేస్తూ జిల్లా ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించడమే వారి ప్రధాన లక్ష్యంగా వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. ఎందుకు నిదర్శనమే ఈ అంశం. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పాత ఓపి కేంద్రం వద్ద ఆక్సిజన్ పైప్ లైన్ లీకేజ్ కారణంగా ప్రతిరోజు అర్ ద టన్ను ఆక్సిజన్ లీక్ అవుతోంది. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు తమ నిర్లక్ష్యంతో కనీసం చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు



పరిస్థితి మరింత దౌర్భాగ్యంగా తయారైంది. పర్యవేక్షించాల్సిన అధికారులు కేవలం తమ కార్యాలయాలను ముస్తాబు చేసుకునేందుకు కాలాన్ని వృధా చేస్తున్నారంటూ అక్కడి వైద్యులే తీవ్రమైన ఆరోపణలు చేస్తున్న కనీసం కనికరం లేని ఆ అధికార యంత్రాంగం తమ నిర్లక్ష్యాన్ని మరోసారి నిరూపించారు. కనీసం పేద ప్రజల ప్రాణాలను రక్షిద్దామనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా వారు వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. సంబంధిత అధికారులు కూడా వారికి తెలిసిన దానిని మరమ్మత్తు చేసే దిశలో అడుగులు వేయడం లేదు. మరమ్మతు చేసేందుకు సంబంధించి ఓ టెక్నీషియన్ ను తీసుకువచ్చి బేరం పెట్టినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక అధికార యంత్రాంగం వారి నిర్లక్ష్యంతో ఎలాంటి ప్రమాదం పొంచి ఉందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ మొద్దు నిద్రను వీడి పేద ప్రజల ప్రాణాలకు అపాయాన్ని తొలగించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో యథేచ్ఛగా నిర్మాణాలు

## - ఆసుపత్రి కాంపౌండ్‌లో బయటి వారు నిర్మాణాలు

## - చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు, సిబ్బంది

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పరిధిలో ఉన్న కాంపౌండ్ వద్ద బయటి వ్యక్తులు యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఆసుపత్రి పరిధిలో ఉన్న మార్చురి వద్ద ఏకంగా గోడను నిర్మిస్తున్నారు. ఆసుపత్రికి సంబంధించిన కాంపౌండ్ వాల్ మీద పక్కన నిర్మాణాలు చేస్తున్న ఇంటి యజమాని ఆసుపత్రి కాంపౌండ్ వాల్పై నిర్మాణాలు చేస్తున్న అధికార యంత్రాంగం కనీసం దాని గురించి పట్టించుకోవడం లేదు. నిత్యం పర్యవేక్షించే ఆసుపత్రికి సంబంధించిన సెక్యూరిటీ సిబ్బంది వారు యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్న చూసి చూడనట్లు వ్యవహరించడం పై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. వారు మామూళ్ల మత్తులో ఉండడంతో యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# అశ్వ వాహనంపై లక్ష్మీనరసింహస్వామి విహారం

## - శ్రీవారి అలుకోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : భక్తుల కొంగు బంగారం.. పిలిస్తే పలికే దైవంగా.. భక్తకోటిని అలరిస్తూ కోరికలు తీర్చే దైవం శ్రీమద్ కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీవారు అశ్వవాహనంపై తిరువీధుల్లో విహారం చేశారు. రాత్రి 8 గంటల సమయంలో ఆలయం వెలుపల ఉన్న సద్దుల మండపం లో శ్రీవారి అలుకోత్సవాన్ని ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా అశ్వవాహనం ప్రారంభానికి ముందు శ్రీవారి అలుకోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారు హఠాత్తుగా అదృశ్యం కావడం పై శ్రీవారి ఇష్ట సకులు శ్రీదేవి, భూదేవి అలకబూనిన తీరును ఆచార్య రుత్వికులు నరసింహ చార్యులు వివిధ వర్ణాల తో అభినయిస్తూ భక్తులకు వివరించారు. అనంతరం తిరువీధుల్లో విద్యుత్ కాంతుల మధ్య అశ్వవాహనంపై విహరిస్తున్న శ్రీవారిని భక్తులు దర్శించుకున్నారు. అంతకు మునుపు యాగశాలలో శ్రీవారికి నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంటపోస్తవానికి స్వామి వారిని తీసుకొచ్చారు. ఉభయదారులుగా ఆదోనికి చెందిన గండి ఉద్గావి భీమాచార్యులు, కుమారులు గండి జయసింహ, గండి విజయ సింహా వ్యవహరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# ప్రతి గ్రామ పంచాయతీలో ఫారంఫండ్స్ పనులను చేపట్టాలి..

## - కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ లోనూ ఫారం ఫండ్స్ పనులు చేపట్టాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవం, పల్లె పండుగ కార్యక్రమం పై కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామపం చాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ పనులను గ్రౌండింగ్ జరగాలన్నారు. జిల్లాలో 7760 లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 1784 ఫారంఫండ్స్ మంజూరు కావడం జరిగిందని,840 పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి పంచాయతీలోనూ 3 నుంచి 5 ఫారంఫండ్స్ గ్రౌండ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు. పశువుల షెడ్లు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా నెలాఖ రులోపు పూర్తి చేయాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు.





# దురాశ... అవమాన భారంగా నిలిచేనా..

- పాల్పడింది అక్రమార్జన... కులం కార్డు బూచితో దబాయింపు
- దోచుకున్న భూమిని కాపాడుకునేందుకు యా ఎండకు ఆ గొడుగు
- తెలిసి తెలియక అండదండలదించి... అసలు విషయం తెలిసాక....
- సహాయ నిరాకరణ చేస్తున్న పుర ప్రముఖులు
- ధర్మవరంలో ఓ అన్నదమ్ముల భూభాగోతం ఇది
- కలహాల భూమిగా మారిన 544 సర్వే నెంబర్

**ధర్మవరం మేజర్ న్యూస్:** దురాశ దుఃఖానికి చేటు అంటుంటారు కొందరు పెద్దలు. ఈ సూక్తి ఆ దురాశకు పాల్పడిన వారిలో ఒక్కొక్కసారి అవమాన భారంగా నిలవక తప్పదు. నాది కాదన్నప్పుడు.. స్వతంత్రంగా తప్పుకుంటే పలువురు అందరిలోనూ హుందాగా ఉంటుంది.. అది ప్రముఖులై ఉండి.. గుడ్డిగా వాదిస్తూ పనికట్టుకుని అడ్డుపడితే పలువురిలో నవ్వుల పాలు కాక తప్పదు. అది సమాజంలో మాయని మార్చుగా నిలుస్తుందనలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అందుకే ఇతరుల వస్తువులను కానీ భూములు కానీ స్థలాలు కానీ సొంతం చేసుకోవాలన్న... వెనుక ముందు ఆలోచిస్తే వాటి పూర్వాపరాలు బయటపడతాయి. అలా కాకుండా మూర?ంగా ముందుకు వెళితే ఉన్నది పోతుంది చివరికి మర్యాద కూడా మటుమాయమవుతుంది. ఇది ధర్మవరం పట్టణంలోని చేనేత వర్గానికి చెందిన ఓ అన్నదమ్ముల భూ బోగోతానికి నిదర్శనం కాగా అందు 544 సర్వే నెంబర్వివాదానికి వేదికగా మారింది.

### ఆ వివాదాస్పద భూమి అసలు కథ ఏంటంటే..

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల వద్ద 54 సర్వే నంబరులో సిరిపి రామన్న గారి ఆంజనేయులు సిరిపి రామన్న గారి చిన్న అంజనప్ప, సిరిపి చిన్నారమ్మ, చింతకాయల వెంకటప్ప గారి చిన్న పాపమ్మ లకు 84.75 ఎకరాల భూమి పిత్రార్జితంగా ఉండేది. 1970లో తమ అవసరాల దృష్ట్యా ఆ భూమిలో కొంత భాగాన్ని కాలేజీ నిమిత్తం కొంత ఎన్టీఆర్ గృహాలకు విక్రయించారు. 26.39 ఎకరాలు మిగిలి ఉంది. ఈ భూమిని సబ్ డివిజన్ చేయగా ఇందులో 544 2ఈ 1ఏ 20.24 ఎకరాలు ప్రత్యేక పట్టా కింద తీసుకురాగా. మిగిలిన 6.15 ఎకరాలలో 3 ఎకరాలు 1978లో సిరిపి చిన్న ఆంజనేయులు కుమారుడు సిరిపి కృష్ణప్ప నుంచి చింతమాకుల నాగదాసు కొనుగోలు చేయగా, మిగిలిన 3.15 ఎకరాల భూమిని 2005లో చంద్రప్ప గారి అచ్చమ్మ కుమారులు అక్కులప్ప ఓబులేసు పుల్లప్ప కేసప్పల నుంచి ధర్మవరం పట్టణానికి చెందిన లక్ష్మయ్య కుమారులు పి రంగయ్య పి ప్రభాకర్లు కొనుగోలు చేసి 2018లో సబ్ డివిజన్లో చేసుకున్నట్లు అటు చింతమాకుల కృష్ణస్వామి ఇటు రంగయ్య, ప్రభాకర్లు సబ్ డివిజన్ పై కూడా సంతకాలు చేసినట్లు స్పష్టంగా రికార్డులు చెబుతున్నాయి. తన వాటా కింద వచ్చిన 3 ఎకరాల భూమిని 2018 లో చింతమాకుల నాగదాష్ కుమారుడు కృష్ణ దాస్ నుంచి అంజి నాయక్, చౌదరి, తో పాటు మరో ఇద్దరు కొనుగోలు చేసి జీబీ చేయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరి నుంచి గస్తీ ఓం ప్రకాష్ కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేయించుకున్నట్లు సమాచారం.

### కులం కార్డుతో దబాయింపు..

544 -2 ఈ 1బి సర్వే నంబర్ లో 3.15 ఎకరాల రిజిస్ట్రేషన్ చేయించుకున్న సదర్ అన్నదమ్ములు 544- 2ఈ 1సీ లో 3 ఎకరాల స్థలాన్ని తమ భూములోకి కలుపుకొని ఆ రెండింటి సర్వే నెంబర్ భూముల్లోకి మరి ఎవరిని రానీయకుండా బెదిరింపులకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఆక్రమించిన భూమిని కాపాడుకునేందుకు యా ఎండకు ఆ గొడుగు పట్టే సంస్కృతిని తీసుకొచ్చినట్లు తెలుస్తోంది . ఏ పార్టీ అధికారంలోకొస్తే ఆ పార్టీలోకి అన్నదమ్ములు ఎవరో ఒకరు చేరడం ఆ భూమిని కాపాడుకుంటూ వచ్చే పరిస్థితి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన వారు పూర్తిస్థాయిలో దిగి ఆక్రమించిన భూమిని రాబట్టుకునేందుకు నానా ఇబ్బందులు పడే పరిస్థితి ధర్మవరం పట్టణంలో ఏర్పడుతోంది. మీరు కొనుగోలు చేసిన 3.15 ఎకరాలు మిగిలిన భూమి ఉంటేనే మాకు స్వాధీనం చేయాలని కొనుగోలు చేసిన వారు అడుగుతున్నా వారిపైనే దబాయించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఆపై చేనేత వర్గానికి చెందిన బీసీలము కావడం వల్లనే మమ్ములను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆ భూమిని ఆక్రమించిన ఆ సోదరులు పేర్కొనడం పలు విమర్శలకు దారితీస్తోంది. వారికి అండగా నిలిచిన పలువురు చేనేత ప్రముఖులు సైతం ఆ సోదరులు చేస్తున్న నాటకాలను భూదోపిడీని తెలుసుకొని ఒక్కొక్కరు వారి నుంచి దూరమయ్యే పరిస్థితి నెలకొంది. తెలిసో తెలియక ఆ అన్నదమ్ముల మాట విని వారికి అండగా నిలిచామని అసలు విషయం తెలిశాక అలాంటివారికి సహకరించామా అన్న సిగ్గుతో బాధపడుతున్నామని పలువురు చేనేతలు పేర్కొనడం విశేషం.



## వైసీపీ కార్యకర్తలకు అండగా వైఎస్సార్ నాయకులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామం సర్పంచ్ కే వన్నప్ప ప్రమాదవసత్తు బైక్ నుండి క్రిందికి పడి హాస్పిటల్ నందు చికిత్స పొంది గ్రామానికి విచ్చేశారు. సర్పంచ్ వన్నప్ప ను వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న కనేకల్ మండలం వైసీపీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షులు వేమన్న కనేకల్ మండలం యూత్ విభాగ అధ్యక్షులు కే తేజ, రాచ్చుమర్రి నాగరాజు, మారంపల్లి మహేష్, చంద్ర, ఉడేగోళం మల్లికార్జున, బ్రహ్మసముద్రం వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ లోకేష, మల్లికార్జున, వెంకటేశ్వర్ రెడ్డి, కిషోర్ తదితరులు పరామర్శించినారు.

## మలసముద్రం పంచాయితీలో వీధి లైట్లు ఏర్పాటు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మలసముద్రం పంచాయతీలో సర్పంచ్ సువర్ణ అశ్వార్థరెడ్డి ఆధ్వర్యంలో వీధి లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. పంచాయతీలోని భూదివాడ్లపల్లి జక్కస ముద్రం మలసముద్రం గ్రామాలలో వెలగని వీధి లైట్లతో పాటు అదనంగా మరిన్ని లైట్లను వేయాలని గ్రామస్తులు కోరగా సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి లైట్ల ఏర్పాటు వేయించడం జరిగింది.

## సమస్యల పరిష్కారంపై ఆర్టిఐ ఆధ్వర్యంలో ధర్నా



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని సమాచారం హక్కుచట్టం కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయల ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. కుందుర్పి మండల సమాచార హక్కు చట్టం మండల గౌరవ అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో మండల ప్రజాసమస్యల పరిష్కరించాలని సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆర్టిఐ నాయకులు మాట్లాడుతూ అత్యంత వెనుకబడి, కుందుర్పి మండలంలో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయని సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రజలకు పలువురు నిర్లక్ష్యపు అధికారుల కారణంగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యలకు సంబంధించి వివరాలు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచార అడిగినప్పటికీ కొందరు అధికారుల నిర్లక్ష్యంతో చట్టాన్ని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆందోళన పట్ల స్పందించిన తహసిల్దార్ శ్రీనివాసులు నిరసన కారులతో మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సమాచార హక్కు చట్టానికి లోబడి విధులు నిర్వహిస్తామని, కార్యాలయంకు వచ్చే సమస్యలు తప్పకుండా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాసులు, రంగస్వామి, జాకీ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.




# 23న అనంతలో సిపిఐ బహిరంగ సభ విజయవంతం చేయండి

### జిల్లా కార్యదర్శి సి జాఫర్ పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నరేంద్రమోడి అనుసరిస్తున్న మితవాద, మతోన్మాద కార్పోరేట్ శక్తుల అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ రాజ్యాంగ పరిరక్షణకై సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 23న అనంతలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడి ప్రభుత్వం తన ఆర్.ఎస్.ఎస్ అనుకూల సిద్ధాంతాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు పావులు కదుపుతోందన్నారు. దేశంలో ప్రాంతాల మధ్య మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా రాష్ట్రాల హక్కులను హరించి వేస్తోందన్నారు. దేశ సంపదను సృష్టించే కార్మికులు, రైతులను విస్మరిస్తూ వారికి వ్యతిరేకమైన చర్యలు చేపట్టడం వల్ల నిరంతరం ఆందోళనలు చేపడుతున్నారన్నారు. సంవత్సరానికి 2 కోట్లు ఉ ద్యోగాలు కల్పిస్తామని ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారు. పలు విధానాలకు వ్యతిరేఖంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని కార్పోరేట్ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాలని డాక్టర్ .ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావడానికి (సిపిఐ) దేశవ్యాప్తంగా సర్దార్ భగత్సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని మార్చి 23 తేది నుండి ఏప్రిల్ 14వ తేది వరకు ప్రచారకార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.

అందులో భాగంగా మార్చి 23వ తేది (ఆదివారం) సాయంత్రం 4 గంటలకు లలిత కల పరిషత్ వద్ద రైతు బజార్ నుంచి ర్యాలీగా అనంతపురము నగరంలోని కె.ఎస్.ఆర్. జూనియర్ కాలేజి ముందు బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటుందన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పాల్గొంటారన్నారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి నారాయణస్వామి, సి. మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, వికె కృష్ణుడు, సిపిఐ నగర కార్యదర్శి , నగర సహాయ కార్యదర్శి అలీపీరా సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## కలేకుర్తిలో భూ సర్వే పై రైతులకు అవగాహన

### • జిల్లా అధికారి రూపాల నాయక్

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని కలేకుర్తి గ్రామం నందు ఫేసు 2 భూ సర్వే పై రైతులకు జిల్లాస్థాయి అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్వేలో ఉపయోగించే అధునాతన పరికరాలను పై వివరించారు. ప్రభుత్వము భూ సమస్యలను తగ్గించడానికి ఖచ్చితమైన భూ సర్వే ను నిర్వహించి హక్కు కల్పించేందుకు ఈ సర్వేలు నిర్వహిస్తున్నామని జిల్లా భూ సర్వే అధికారి రూపాల నాయక్ అన్నారు. అనంతరం భూ సర్వే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ సర్వే జిల్లా అధికారి రూపాల నాయక్ ఇన్చార్జి తహసిల్దార్ నాగరాజు, ఆర్ ఎస్ డి టి విజయ్ కుమార్, డిఎల్ఓఎస్ సూర్యనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే సో రత్నాకర్ బాబు, సర్వేరు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాల కులాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం హర్షనియం...

### చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బేడ బుడగ జంగాల కులాలను ఎస్సీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో నిర్మాణం చేయడం హర్షనీయమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు అర్బన్ టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతపురం ప్రభుత్వాసుపత్రి కమిటీ సభ్యుడు కోనంకి గంగారాం, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు సాకే వెంకటేష్ క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరు, ఎన్బికే నారాయణస్వామి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండారు శివకృష్ణ, బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శిరిశాల అంజి, చిన్న, బలగొల్ల మారెన్న, శిరిశాల మల్లిక, రుద్రాక్షల కొండ, ఎడవల్లి రమేష్, తాటికొండ కుళ్లాయప్ప, బలగొల్ల జమ్మయ్య, ఎడవల్లి చంద్ర, మోతి ఎర్రస్వామి, సంకుల లక్ష్మయ్య, ఎడవల్లి మహేష్, సిరివాటి రాము మోతి రాజు బలగొల్ల జయ శిరిశాల నారాయణస్వామి మోతి రాము శిరిశాల జాను మోతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీ పై అవగాహన కల్పిస్తున్న

### అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని ఐ సి డి సి కార్యాలయంలో శుక్రవారం అంగన్వాడి టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 2వ రోజు అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న పాల్గొని, అంగన్వాడి టీచర్లకు, బాల్య వివాహ నిషేధిత పర్యవేక్షణ కమిటీ సభ్యులుకు బాల్య వివాహాలు చట్టాలు, టీనేజీ ప్రెగ్నెన్సీ పై అవగాహన కల్పించారు, బాల్య వివాహాలు జరగ కుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు, బాల్యంలో వివాహాలు చేసుకుంటే వచ్చే అనర్థాలు, టీనేజీ ప్రెగ్నెన్సీ వల్ల శారీరక, మానసిక, సామాజిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది అని తెలిపారు, బాల్య వివాహాలు చేస్తే వెంటనే పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టి ఎఫ్ ఐ ర్ నమోదు చేయాలని, మరొకసారి బాల్య వివాహాలు చేయాలంటే వారిలో భయం పుట్టేలా చట్టాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచ్ లలితమ్మ ఐసిడిఎస్.సిడిపి ఓ,శ్రీదేవి, అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ,సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ్, సాయి కుమార్, దేవరకొండ బాలాజీ శర్మ, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి అర్చకులు మహేష్, అంగన్వాడి టీచర్లు నాగలక్ష్మి, శ్యామల,నిర్మలమ్మ, కళావతి, కుమారి, అంగన్వాడి హెల్పర్స్ నాగలక్ష్మి లీలావతి పాల్గొన్నారు..





## అసెంబ్లీలో 'ప్రగతి' సింధూరం

# ఆటల్లో.. 'ప్రతిభా' సింధూరం..

### 15 రోజులు.. 15 ప్రశ్నలు

### ఆటల పోటీల్లోనూ విజయం

### ఎమ్మెల్యే పల్లె సింధూరపై ప్రముఖుల ప్రశంసలు

( శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్) : మామకు తగ్గ కోడలు అనిపించుకున్నారు.. యంగ్ అండ్ డైనమిక్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలపై 15 రోజుల పాటు సాగిన అసెంబ్లీలో తన గళాన్ని అత్యంత ప్రతిభావంతంగా వినిపించారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఫిబ్రవరి 24న ప్రారంభమైన శాసనసభ సమావేశాలు మార్చి 20 వరకు కొనసాగాయి. వినయంతో పాటు తన వాక్చాతుర్యంతో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన తీరు ముచ్చట గొలిపింది. రాజకీయ ఉద్దండులను సైతం ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా శాసనసభ్యులకు మూడు రోజులుగా నిర్వహించిన క్రీడల్లో కూడా అద్భుతంగా రాణించి ప్రముఖుల ప్రశంసలందుకున్నారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

### ప్రజా సమస్యలపై అసెంబ్లీ సాక్షిగా గళం..

గతంలో నల్లమాడ, ఆ తర్వాత ఏర్పాటైన పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ఎన్నికైన శాసన సభ్యులెవరూ ఇంత చురుగ్గా అసెంబ్లీలో మాట్లాడిన దాఖలాలు లేవు. అంతో ఇంతో తన మామ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఒక్కరే స్వచ్ఛమైన తెలుగులో అనర్గళంగా ప్రజా సమస్యలను ప్రస్తావించారు. ప్రస్తుతం ఆయన ప్రగతి జాడల్లోనే కోడలు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పయనిస్తున్నారు.



### అక్కడ మాటలు... ఇక్కడ ఆటలు..

అసెంబ్లీలో తన మాటల చతురతతోను, మైదానంలో తన క్రీడా ప్రతిభతోను మెప్పించారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. మూడు రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో తన అద్భుత ఆటతీరుతో అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించడం విశేషం. ఎంతో ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికి హంగు అర్బటాలకు దూరంగా ఉండడం ఆమె నిరాడంబర వ్యక్తిత్వానికి నిదర్శనం.

### 15 రోజులు..15 ప్రశ్నలు..

15 రోజులపాటు సాగిన శాసనసభ సమావేశాల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సుమారు 15 అత్యంత ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో 'మామ పల్లె రఘునాథ్ రెడ్డికి తగ్గ కోడలు అని నిరూపించుకున్నావ్' అని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతులమీదుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశంసలు అందుకున్నారు.

### సమస్యలు ప్రస్తావిస్తూ... పరిష్కారానికి అభ్యర్థిస్తూ...

పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులు, రెండు రిజర్వాయర్లకు నీళ్లు ఎప్పుడు ఇస్తారు ? ఆ పనులు ఎప్పటీ నుంచి ప్రారంభిస్తారో అసెంబ్లీలో ప్రస్తావించారు.అదే రోజు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో ఎమ్మెల్యేలకు నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పుట్టపర్తి విమానాశ్రయం అభివృద్ధి చేయాలని, సర్వీసులు నడపాలని ప్రత్యేకంగా కోరారు. అదేవిధంగా బుక్కపట్నం డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అంతేకాకుండా పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంత్యుత్సవాలకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి నారా లోకేష్ ను కోరారు.

రాష్ట్రంలో అతి ప్రధాన సమస్య వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో ప్రస్తావించారు. బీసీ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహ నిర్మాణం కోసం రూ.3 కోట్లు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీకి బీసీ నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా జిల్లా కేంద్రంలో ఉచిత శిక్షణ ఇప్పించాలని కోరారు.

నూతనంగా ఏర్పాటైన సత్యసాయి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంతో పాటు శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించారు. నాడు నేడు కింద అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాల భవనాలను తిరిగి ప్రారంభించాలని కోరారు.

పుట్టపర్తి నియోజకవర్గం, కాకుండా సత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయాలని, అదేవిధంగా శాశ్వత అంగన్వాడి భవనాలను ప్రభుత్వం సకాలంలో నిర్మించాలని ప్రస్తావించారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యాన రైతులకు 10 ఎకరాల వరకు సబ్సిడీ వర్తించేలా ప్రత్యేక జీవో ఇవ్వాలని, అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీతో డ్రిప్పు స్ప్రింకర్లు మిగతా రైతులకు 90 శాతం రాయితీతో అందించాలని ప్రస్తావించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో అర్ధాంతరంగా ఆగిపోయిన టిడ్కో ఇండ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన 864 గృహాలను తిరిగి నిర్మించేలా ప్రభుత్వం రీటెండర్లు పిలవాలని గట్టిగా ప్రస్తావించారు. ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే అవకాశాలు ఉన్నాయా? అదేవిధంగా పార్ట్ టైం టీచర్స్ కు మినిమం టైమ్ స్కేల్ ఇచ్చే అవకాశం ఉందా? ఈ పాఠశాలల్లో పనిచేస్తున్నవారికి 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పదవీ విరమణ వయస్సు పెంచే అవకాశం ఏమైనా ఉందా? అని ప్రభుత్వాన్ని కోరారు.

### క్రీడల్లోనూ ప్రతిభా సింధూరం

విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శాసనసభ్యులకు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత ప్రతిభను కనబరిచారు. టగ్ ఆఫ్ వార్ పోటీల్లో మహిళా ఎమ్మెల్యేలు టీం లో పల్లె సింధూర రెడ్డి సభ్యురాలుగా ఉన్న జట్టు విజయం సాధించారు.

ఆ తర్వాత పురుషుల జట్టు కెప్టెన్ గా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు మహిళల జట్టు కెప్టెన్ గా మంత్రి గుమ్మడి సంధ్యారాణి జట్టు టగ్ ఆఫ్ వార్ పోటీలో కూడా మహిళ ఎమ్మెల్యేల జట్టు విజయం సాధించింది. ఈ జట్టులో సభ్యురాలైన పల్లె సింధూర రెడ్డి జట్టు విజయం సాధించారు. ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ సింగిల్, ఉమెన్ డబుల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పల్లె సింధూర రెడ్డి విజయం సాధించారు. త్రో బాల్, షటిల్ , వీల్ చైర్ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే అత్యంత ప్రతిభను కనబరిచి టైటిల్ సాధించారు.

ఏపీలో 2003 నియామక నోటిఫికేషన్ ద్వారా ఆ తర్వాత ఉద్యోగాలు పొందిన 11,000 మంది టీచర్లు ప్రభుత్వ పోలీస్ కానిస్టేబుల్, ఇతర ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యే సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు.

### సీఎం, డిప్యూటీ సీఎం చేతుల మీదుగా బహుమతులు

విజయవాడలోని ఏ వన్ కన్వర్షన్ హాల్లో శాసనసభ్యులు, ఎమ్మెల్సీలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతులమీదుగా కప్ లు, మెమెంటోలను అందజేసి అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు విడపనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఉన్న రెండు బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ సూచనల మేరకు ఎస్ఐ ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో మాళాపురం వద్దనున్న బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రెండు సోలార్ బేస్డ్ కెమెరాలను బిగించారు. అదేవిధంగా... విడపనకల్లు నుండి రాష్ట్ర సరిహద్దు మధ్యలో ఉన్న ఇంకొక బ్లాక్ స్పాట్ ప్రాంతంలో రంబుల్ స్ట్రిప్స్ , క్యాట్ ఐ లను ఏర్పాటు చేశారు.

## మెడ్స్ ఫార్మసీ ప్లేస్‌మెంట్ డ్రైవ్ 2025 విజయవంతం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురంలోని బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో 2025 మార్చి 20, 21 రెండు రోజుల పాటు మెడ్స్ ఫార్మసీ సంస్థ క్యాంపస్ నియామకాలు విజయవంతంగా నిర్వహిం చాయి. ఈ డ్రైవ్‌లో మొత్తం 70 మంది విద్యార్థులు పాల్గొనగా, 40 మంది విద్యార్థులు మెడ్స్ ఫార్మసీ సంస్థలో ఉద్యోగావకాశాలు సంపాదించారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం రూ. 2.4 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు లభించనుంది. మెడ్స్ ఫార్మసీ భారతదేశంలోని రెండవ అతి పెద్ద ఫార్మసీ సంస్థగా గుర్తింపు పొందింది. నాణ్యత, నూతన ఆవిష్కరణలు, అంతర్జాతీయ స్థాయిలో విస్తరణలో ప్రత్యేక స్థానం సంపాదించిన ఈ సంస్థ విద్యార్థులకు ఉత్తమ అవకాశాలను అందిస్తోంది. ఈ సందర్భంగా బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ ఎంపికైన విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ ప్రిన్సిపల్ డా. వి. శ్రీధర్, మేనేజ్మెంట్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ ప్లేస్‌మెంట్ డా. భాను కిరణ్, ప్లేస్‌మెంట్ ఇంచార్జ్ వేంకటేశ్ నాయక్ పాల్గొన్నారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతం కావడంపై కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు

## ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపిన బంగారు కృష్ణమూర్తి



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని వాల్మీకి బోయల తరఫున అసెంబ్లీలో వారి సమస్యలపై గళం వినిపించిన రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ లకు రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే లు ప్రక్కనున్న కర్ణాటకలో వాల్మీకి, బోయలు ఎస్టీలుగా ఉన్నారని, రాష్ట్రంలో 69 సంవత్సరాలుగా వాల్మీకి బోయలు న్యాయబద్ధమైన పోరాటం చేస్తున్నారని పేర్కొన్నట్లు తెలిపారు. ఎస్టీ జాబితాలోకి ప్రభుత్వం దృష్టికి వారు తీసుకురావడం హర్షనీయమన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దలు కేంద్ర ప్రభుత్వం తీసుకెళ్లి బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరిస్తే కూటమి ప్రభుత్వానికి వాల్మీకి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ మరుగుదొడ్లకు భూమిపూజ

రొద్దం, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన పంచాయతీ స్థలంలో కమ్యూనిటీ మరుగుదొడ్లకు తెదేపా సీనియర్ నాయకుడు మాధవ నాయుడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నరహరి, ఈసీ హరీష్, మాజీ సర్పంచ్ అశ్వత్ నారాయణ, కిష్టప్ప, కాంట్రాక్టర్లు చెన్నకేశవులు, రుద్ర, డీలర్లు సిద్ధన్న, ఆదిశేషు, మాజీ ఎంపీటీసీలు, ఎస్ అక్బర్, చంద్రశేఖర్, వాల్మీకి చిరంజీవి, కిష్టఫీల్డ్ అసిస్టెంట్ నరసింహమూర్తి, చెరువు సంఘం అధ్యక్షుడు పి కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మేదర కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మే దర్ కాలనీ లో తాగునీటి సమస్య నెలకొందని, తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో కాలనీ మహిళలు సచివాలయం- 1 వద్ద. ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ వేసవికాలం మనిషికి ప్రాణాధారమైన మంచి నీరు లేకపోవడంతో ప్రైవేటు ట్యాంకర్లను కాలనీ వాసులు ఆశ్రయిస్తున్న ట్లు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆ కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందని దానికి తగ్గట్టు అధికారులు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా కూడా ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నార న్నారు. నల్లమాడ మండల కేంద్రంలో పంచాయతీ నీళ్లు గాని, సత్య సాయి నీళ్లు ప్రజా అవసరాలకు కాకుండా కొంతమంది పండ్ల తోటలకు, ఇటుకుల బట్టి లకు వాడుకుంటున్నారని అటువంటి వారిపై పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



పంచాయతీ అధికారులు సర్వంచ్ విచారణ నిర్వహించి అక్రమంగా నీటిని వాడుకుంటున్న వారిని గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అంతే కాకుండా మేదర కాలనీలో సత్యసాయి నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె చంద్ర, సిపిఐ నాయకులు గంగాద్రి, సురేష్, మేదర కాలనీవాసులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు పనిభారం తగ్గించాలి

నల్లమాడ, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని కోరుతూ శుక్రవారం సత్య సాయి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, డిఎల్పిఓ లకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నే వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ఉదయం నుంచి రాత్రి వరకు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో అనారోగ్యాలకు గురవుతున్నారని వివరించారు. అనేక రకాల పనులు చేయిస్తుండడంతో పంచాయతీ కార్యదర్శులు మానసికంగా ఒత్తిడికి లోనై బీపీ, షుగర్ ,ఇతర సమస్యలకు గురై ఆసుపత్రులకు తిరగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క మార్చి నెల చివరి కావడంతో ఇంటి పన్నులు వసూలు, ప్రభుత్వ పథకాల సర్వే చేస్తూ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా తమ వంతు సేవలు అందిస్తున్న ఉన్నతాధికారులు అనేక కారణాలు చూపి సక్రమంగా విధులు



నిర్వహించలేదని అజమాయిషి చేస్తున్నారన్నారు. వీటన్నిటి పైన జిల్లా స్థాయి అధికారులు పరిశీలించి పని ఒత్తిడిని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అసోసియేట్ ప్రెసిడెంట్ రామ మోహన్, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ట్రెజరర్ జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోపి, గణేష్, పలువురు పంచాయతీ కార్యదర్శు లు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర గౌ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి లోకేష్ బాబు కు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ళ తిరుపాలు మాట్లాడుతూ మాదిగల 30 సంవత్సరాల పోరాటాల లక్ష్యం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును రాష్ట్ర యూనిట్ గా మంత్రిమండలిలో, అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో, ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి సహకరించిన మంత్రులకు, శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. 1994లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుంచి ఈరోజు వరకు ఉద్యమానికి, మాదిగలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉంటూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వల్లే ఎస్సీలలో విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాలలో సమాన అవకాశాలు దక్కుతాయని, అట్టడుగు కులాలు కూడా అభివృద్ధి చెందుతారన్నారు.



పేదరికం నిర్మూలించవచ్చని, ఎస్సీ సామాజిక వర్గాల్లో మరింత వెనుకబడిన వారికి న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని ఉమ్మడి రాష్ట్రంలోనే తొలి అడుగు వేసి ఎస్సి వర్గీకరణ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుందని తెలిపారు. స కూటమి ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటామనీ,అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సింగనమల పాండు, నాగభూషణం, వెంకటేష్ గౌడ్ భాను ప్రకాష్,హరి,ఆనంద్, రామంజి,భాష రాధిక, శ్యామల బేబీ, అంజలి, శివా, రామకృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దౌర్జనంగా భూ కబ్జా చేస్తున్న వారిని అరెస్టు చేయాలి

**- సీపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్లంబర్ కార్మికులకు ప్రభుత్వము ఇచ్చిన భూమిలో కొంతమంది ఆక్రమణదారులు దౌర్జన్యంగా భూ కబ్జా చేస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు ఒకటవ పోలీస్ స్టేషన్ పట్టణ సిఐ నాగేంద్ర ప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని సర్వేనెంబర్ 650-2 లో ప్రభుత్వం ప్లంబర్స్ కు కేటాయించింది అని, కానీ భూమి విలువ రేటు పెరగడంతో కొంతమంది పూర్తిగా ప్లంబర్స్ కార్మికులకు చెందకుండా అన్యాక్రాంతం చేయాలని ఒక్కొక్కరి పేరు మీద పది, పన్నెండు పట్టాలు సృష్టించి ప్లంబర్స్ కార్మికులకు మట్టి కొట్టే పరిస్థితి తీసుకొచ్చారు అని మండిపడ్డారు. అనేక సంవత్సరాలుగా ప్లంబర్ కార్మికుల సొంత ఇంటి కలను దూరం చేస్తున్నారు అని తెలిపారు. ఇప్పటికైనా ప్లంబర్స్ కార్మికుల భూమి లో



కబ్జాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని సీఐను కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శి లక్ష్మీనారాయణ, గోవిందరాజులుతో పాటు తాజు, ఆంజనేయులు, భాష, రామసుబ్బయ్య, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కర్ణాటక అసెంబ్లీ స్పీకర్ ఖాదర్‌ను ఘనంగా సత్కరించిన పురం సాదుచెట్టి సంఘం నాయకులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్ర మంగళూరులో సాదుచెట్టి సంఘం ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న శ్రీ మారియమ్మ దేవాలయం కోసం కర్ణాటక అసెంబ్లీ స్పీకర్, మంగళూరు ఎమ్మెల్యే ఖాదర్ నుంచి ప్రభుత్వం తరపున రూ.50లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తమ వంతుగా కృషి చేసిన హిందూపురం సాదు చెట్టి సంఘం ఉపాధ్యక్షులు జి.సి శ్రీధర్ మరియు ప్రియా గంగాధర్ అసెంబ్లీ ఆవరణలో స్పీకర్ ఖాదర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాదుచెట్టి సంఘం నాయకులు సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి మండల టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

లేపాక్షి ,మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం మండల టాస్క్ పోర్స్ కమిటిని తహసీల్దార్ సౌజన్య లక్ష్మి అధ్యక్షతన ఎంపిక చేయడం జరిగింది. ఈ కమిటీలో ఎంపిడిఓ, యస్ఐ, ఫారెస్ట్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ, ఆర్ అండ్ బి ఏఈ, ఎండోమెంట్ అధికారులు, పంచాయతీరాజ్ ఎ ఈ సభ్యులుగా ఉంటారని తహసీల్దార్ పేర్కొన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసమే ఈ కమిటిని ముఖ్యుద్దేశ్యమన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైసీపీ నాయకులు..



రొళ్ల మేజర్ న్యూస్:దాసరపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సర్పంచ్ గౌరమ్మ మనవరాలు వివాహ వేడుకలు రొళ్ల పట్టణంలోని లక్ష్మీ ప్యాలెస్ లో జరిగినది ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా.. మాజీ మంత్రి హెచ్ బి,నర్సగౌడ్,మాజీ, ఎమ్మెల్యే వైటి,ప్రభాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి,జీబి,శివకుమార్,మందలపల్లి సర్పంచ్ అశ్వత్ దాసరపల్లి చిత్తయ్య మాజీ డీలర్,మల్లేష్,నాగరాజు లింగరాజు,తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గౌరమ్మ తనయుడు శివన్న,ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసిపి నాయకులకు శాలువ కప్పి సన్మానించారు.

## రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలి

ముదిగుబ్బ,మేజర్ న్యూస్: ముదిగుబ్బు పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం, విస్తరణ కారణంగా అత్యంత విలువైన భూములు కోల్పోయిన రైతులకు సబ్ రిజిస్టర్ వ్యాల్యుయేషన్ ప్రకారం పరిహారం అందించాలని శుక్రవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన అభివృద్ధి శాఖ మంత్రి మధుకర్ కి బీజేపీ రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ వినతిపత్రం అందజేశారు. ముదిగుబ్బ– పుట్టపర్తి రహదారి రెండు వరుసల రహదారి నిర్మాణం కారణంగా సగం భూములు కోల్పోయిన, దానిని నాలుగు వరుసల రహదారి గా విస్తరించడంతో ఉన్న కొత్త పార్టీ భూములను కోల్పోతున్నామని, తద్వారా ఉపాధి కోల్పోతున్నామన్నారు, పట్టణ శివారులో అత్యంత విలువైన భూములను కోల్పోతున్న రైతులకు తగు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయనను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, నాగ భూషణ, గంగులప్ప, ఫణి కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆదాయం ఫుల్... సౌకర్యాలు నిల్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారపు సంత ద్వారా పంచాయితీకి సుంకాల రూపంలో లక్షలాది రూపాయల ఆదాయం వస్తోంది. వారపు సంత నిర్వహించే ప్రాంతంలో కనీస సౌకర్యాలు సైతం కల్పించకపోవడం దారుణమని వ్యాపారులు, ప్రజలు, వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నా రని శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సంత వేలంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు విమర్శించారు. ముదిగుబ్బలో వారం వారం నిర్వహించే వారపు సంత జిల్లా లోనే ప్రసిద్ధిగాంచింది అన్నారు. సంతకు స్థానికులే కాక దూర ప్రాంతాల నుంచి వ్యాపారులు, పశువుల క్రయ విక్రయ దారులు భారీగా తరలి రావడం జరుగుతుం దని, ప్రతివారం వేలాది పశువుల క్రయ విక్రయాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. వీటితో పాటు నిత్యావసర సరుకులు, కూరగాయల దుకాణాలు వందలాదిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు, ఇవాళ సంతకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడం జరుగుతుందన్నారు.వ్యాపారులు, ప్రజలు, పశువుల సౌకర్యార్థం కనీస తాగునీటి సౌకర్యం కల్పించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఈ వారపు సంత తో పంచాయతీకి ప్రతి ఏటా లక్షలాది రూపాయలు ఆదాయం వస్తున్న వారపు సంత ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించడం గాని, నీటి సౌకర్యం



కల్పించడం గాని చేయకపోవడం దారుణమని వాపోయారు. ప్రతి ఏటా లక్షలాది ఆదాయం అందించే వారపు సంత నిర్వహణకు సొంత స్థలం లేకపోవడంతో సొసైటీ ఆవరణలో, జాతీయ రహదారి సమీపాన దుకాణాలు ఏర్పాటు చేయడం వలన పలు ప్రమాదాలకు గురి అవుతున్నారని, గతంలో పలువురు ప్రాణాలు కోల్పోయారన్నారు. వారసంత నిర్వహించే ప్రాంతంలో సరైన సౌకర్యాలు, రక్షణా చర్యలు, పశువులు, ప్రజలు, వ్యాపారుల సౌకర్యార్థం శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. సంతలో ప్రజల సౌకర్యార్థం తాగునీటి సౌకర్యం కల్పిస్తామని, మౌలిక వసతులు, రక్షణ చర్యలు చేపడతామని యు ఆర్ డి దివాకర్ హామీ ఇచ్చారు.

# గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద మోరాయించిన మోటరు

## – ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో తక్షణ మరమ్మతులు చేయించాలని ఆదేశాలు జారీ





హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురానికి తాగునీటి అందిస్తున్న గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున మోటార్ పోరాయించింది. సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ సంగం శ్రీనివాసులు సిబ్బందితో ఉదయమే గొల్లపల్లి రిజర్వాయర్ వద్దకు చేరుకుని యంత్రాలను పరిశీలించారు. అనంతపురం నుంచి మెకానిక్ ను పిలిపించి వారితో మాట్లాడారు వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా తక్షణ మరమ్మత్తులు చేయించాలని అందుకు కావలసిన మెటీరియల్స్ అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ హిందూపురానికి గొల్లపల్లి రిజర్వాయర్ నుండి రోజు పది ఎం ఎల్ డి నీరు సరఫరా అవుతుందనీ పలు మార్లు విద్యుత్ అంతరాయం చిన్న చిన్న రిపేర్లు వల్ల ఒకరోజు ఎనిమిది నుండి తొమ్మిది ఎంఎల్ డి సరఫరా అవుతుందని అందువలన పట్టణ ప్రజలకు పూర్తి స్థాయిలో నీరు అందించలేమని విషయాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లామని ఆయన ఆదేశాలతో ప్రత్యేకంగా సరఫరా సామర్థ్యాన్ని పెంచే విధంగా ప్రణాళికల సిద్ధం చేస్తున్నామన్నారు. మరో 15 రోజుల్లో అన్ని పరిస్థితులు సర్దుకుంటాయని నీటి సరఫరా సామర్థ్యం పది నుండి పదహారు ఎం ఎల్ డి అందించే విధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ మోహన్ మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, ఆయూబ్ టిడిపి బీసీ సెల్ నాయకులు దుర్గా నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### – ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోండి



అగళి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం, మరియు 7,8, 9 తరగతిలో మిగిలిన సీట్లు భర్తీ కోసం 2025– 2026 విద్యా సంవత్సరం గాను సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ఎస్. ఓ. నాగరత్నమ్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 7 8 9 వ తరగతిలో కేవలం మిగిలిన సీట్లుకు మాత్రమే ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ పి ఎస్ టి టి పి ఆర్ సి స్కూల్ టీచర్ ట్రైనింగ్ ఒకేషనల్ గ్రూప్ కు సీట్లు అందుబాటులో ఉంటాయని అని అన్నారు.ఈనెల 22 నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు మాత్రమే ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అందుబాటులో ఉంటుందని అన్నారు.హెచ్ టి టి పి//ఏపీ కేజీబీవీ.ఏపీ ఈ ఎఫ్ ఎస్ ఎస్.ఇన్ // వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అనాధ బాలికలు నిరుపేదలు షెడ్యూల్ కులాల తెగలు,వెనుకబడిన తరగతులు,తల్లి లేదా తండ్రిని కోల్పోయిన బాలికలు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ తెలిపారు. కస్తూర్బా బాలికల విద్యాలయాలు ఉన్నత లక్ష్యంతో ఏర్పాటైన కేజీబీవీలో వేలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్నాయన్నారు. గతంలో 6 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందించేవారు. ప్రస్తుతం కేజీబీవీ లో ఇంటర్ వరకు విద్యను అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు కంప్యూటర్ ఆటలు,యోగ తదితర అంశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు స్థానిక కేజీబీవీ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## డిప్యూటీ కమిషనర్‌ను పరామర్శించిన మేయర్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు ను నగర మేయర్ మహమ్మద్ వసీం పరామర్శించారు.డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఒక ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆందోళన చెందవద్దని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు కమల్ భూషణ్, అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికైన శరణ్య



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఈనెల 28వ తేదీన పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్ లో నిర్వహించే జాతీయ స్థాయి బేస్బాల్ పోటీలకు విశ్వభారతి పాఠశాల చెందిన విద్యార్థిని వట్టిపల్లి శరణ్య ఎంపిక య్యారు. నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్బాల్ అండర్ 15 పోటీల్లో ప్రతిభ చాటుకొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శరణ్య ను విశ్వభారతి పాఠశాల యాజమాన్యం, ఉపా ధ్యాయులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శరణ్య తన ప్రతిభను చాటి గ్రామానికి, పాఠశా లకు.మంచి పేరు తేవాలని పలువురు అభినందించారు.

## రాఘవేంద్ర పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ...



రామగిరి మేజర్ న్యూస్: చెన్నై కొత్తపల్లి మండల కేంద్రంలోని రాఘవేంద్ర పాఠశాలలో శుక్రవారం సరస్వతి పూజను నిర్వహించుకున్నారు. రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్ ఉపాధ్యాయులతో కలిసి సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెడ్ విజయకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని, అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి విజయాలను అందుకుంటారని ఆయన ఈ సందర్భంగా సూచించారు. రాఘవేంద్ర పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన సందర్భంగా తెలియజేశారు.

## పింఛన్లపై విచారణ



తనకల్లు, మేజర్ న్యూస్ : అక్రమ పింఛన్ల విచారణలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కనసానివారిపల్లి గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి మెడికల్ పెన్షన్ నెలకు 15000 రూపాయలు పొందుతున్నారు. కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు సదరు గ్రామానికి వెళ్లి పింఛన్ పై విచారణ చేయగా 60 శాతం గా ఉన్న వికలాంగత్వం పత్రాలు మాత్రమే ఉన్నాయని గుర్తించారు. పర్మినెంట్ డిజేబుల్ పింఛన్ పై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఎంపీడీవో పూల రెడ్డప్ప తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం



చిలమత్తూరు, మేజర్ న్యూస్: హిందూపురం శాసనసభ్యులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండలం లోని మొర సలపల్లి పంచాయతీ గ్రామంలో శుక్రవారం డిష్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా 110 మందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు బొట్టు నరసింహ మూర్తి, వెంకట్రామి రెడ్డి, శివకుమార్, నరసింహ, ప్రతాప్, నారాయణ, వెంకటేష్ , వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామగిరిలో గడ్డివామి దగ్ధం



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని రామగిరి గ్రామంలో శుక్రవారం గడ్డివామి దగ్ధమైంది. స్థానికుల వివరాల మేరకు... రామగిరికి చెందిన శంకరయ్య వ్యవసాయ చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. అతని పశువుల కోసం సుమారు ఒక ట్రాక్టర్ వరిగడ్డి, వేరుశనగ పొట్టుతో గడ్డివామిని వేసుకున్నారు. మధ్యాహ్నం ఆ గడ్డి వామి నుంచి పొగలు రావడంతో గమనించిన స్థానికులు బాధితునికి తెలియజే శారు. స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా గడ్డివామి అగ్నికి ఆహుతైంది. ఈ సంఘటనతో సుమారు రూ. 50వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తంచేశారు.

# యానిమేటర్లను తొలగించడం అన్యాయం : సిపిఐ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని మహాలక్ష్మి మండల సమాఖ్య కార్యాలయంలో 52 మంది ఆనిమేటర్లను మరియు అకౌంటెంట్ కృష్ణవేణి లను అనవసరంగా విధుల నుంచి తొలగించాలని కొంతమంది పావులు కదుపుతున్నారని మరి 16 సంవత్సరాల నుంచి పని చేస్తున్నటువంటి కృష్ణవేణి అకౌంటెంట్ ను విధుల నుంచి తప్పుకోవాలని అధికార పార్టీ ప్రజా నాయకుడు వత్తాసు పలుకుతూ న్నారని సిపిఐ పార్టీ నాయకులు ఏపీఎంకు వినతి పత్రం అందజేశారు. అధికారులు ఈ విషయంపై గోరంట్ల మండల ఏపిఎంని వివరణ అడగగా మేము అధికారికంగా ఎవరిని తొలగించలేదని తొలగించబోమని అన్నారు. అక్కడికి వెళ్లినటువంటి సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మండల కన్వీనర్ సుధాకర్ కి సహాయ కార్యదర్శి సురేష్ లు మాట్లాడుతూ ఏ అధికార పార్టీ అయినా పొట్టకూటి కోసం ఉద్యోగాలు చేస్తున్నటువంటి కార్మికులను పుట్టగొడితే మేము సహించబోమని గోరంట్ల మండలంలో వీళ్లను తొలగించాలని చూస్తే మేము సంబంధిత అధికారులకు కంప్లీట్ చేసి జిల్లా వ్యాప్తంగా ఒక ఉద్యమ చేపడతామని వెంటనే అధికార పార్టీ వాళ్లు ఇలాంటి చిన్న చిన్న అని మేటర్ల పైన కక్ష తీర్చుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన వారి కష్టాలు చూడాలనీ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదని, సంబంధిత అధికారులు కూడా నిర్లక్ష్యం చేస్తే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# కేజీబీవీలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోండి



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు 6వ తరగతి, 11వ తరగతి లో ప్రవేశం కోసం అర్హులైన విద్యార్థినులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ నీలిమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ లో దరఖాస్తులు ఈనెల 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు చేసుకోవచ్చన్నారు. అనాథలు, పేద, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ. బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. రేషన్ కార్డు , ఆధార్ కార్డు, పాస్ ఫోటో, తల్లిదండ్రుల కుల ధృవీకరణ పత్రం, జిరాక్స్ కాపీల తో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం కేజీబీవీ పాఠశాలలో సంప్రదించాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై సంబరాలు



పామిడి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించడంపై శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 30 ఏళ్ల పోరాటం ఫలించిందన్నారు. ఎస్సీ వర్గీక రణ ప్రతి ఒక్క మాదిగ ధ్యేయమన్నారు. ఈ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లాలెప్ప, నాయకులు పక్కీరప్ప, ఆదినారాయణ, శాంతరాజు, వికలాంగుల అధ్యక్షులు సర్వేస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో అనంత మెడికోలు విజయాలు స్ఫూర్తిదాయకం

### - యువ డాక్టర్లను అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈ నెల 8 నుంచి 17 వరకు విజయవాడలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 26వ అంతర కళాశాల రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల మెడికోలు వాలీబాల్ ,కబడ్డీ, చెస్, ఫుట్బాల్, టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొని యూనివర్సిటీ లెవెల్ లో చెస్, టేబుల్ టెన్నిస్ పోటీలలో ద్వితీయ బహుమతిని సాధించడం మెడికల్ కళాశాలకు గర్వకారణమని, క్రీడలలో అద్భుతమైన విజయాలను సాధిస్తున్న మెడికల్ స్టూడెంట్స్ ను అభినందిస్తున్నానని, కళాశాల మనకేమిచ్చిందని కాదు కళాశాలను రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో ఏవిధంగా నిలబెట్టాలి అనే ఆకాంక్షతో కష్టపడుతున్న విద్యార్థులు ఉండడం మా కళాశాల అదృష్టం అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్ లు మాట్లాడుతూ, క్రీడలలో కూడా మునుపెన్నడూ లేనంత అభివృద్ధిని, కళాశాలకు మైదానాన్ని ఏర్పాటు చేస్తూ, కోర్టులను ఏర్పాటు చేస్తూ, విద్యార్థులను స్వయంగా దగ్గరుండి వారిని ప్రోత్సహిస్తూ, చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి అవకాశాలను కల్పిస్తు వారితో కలిసి టేబుల్ టెన్నిస్ టెన్నిస్ లాంటి క్రీడలను ఆడి ప్రోత్సహిస్తున్న మా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరా వు గారి కృషి విజయాలకు కారణమని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతూ విజయాలను సాధించే విధంగా తయారు చేయడం అభినందనీయమనీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. చెస్ పోటీలో ద్వితీయ బహుమతి సాధించిన బి దీపక్, లోకేష్, శబరిష్, ఆనంద కృష్ణ, టేబుల్ టెన్నిస్ లో ద్వితీయ బహుమతి సాధించిన పూర్ణ, టి ఎన్ చిద్విలాస్, మనీష్ బొహర, ఆగ్నే తదితరులను ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ ఆచార్య షారోన్ సోనియా, డాక్టర్ తెలుగు మధుసూదన్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ వరదరాజులు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని పోటీలలో పాల్గొని మరిన్ని బహుమతులను సాధించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రోత్సహించారు.



## ప్లంబర్ యూనియన్ మాటున.... దౌర్జనంగా భూకబ్జా చేసిన కేటుగాళ్లను అరెస్టు చేయాలి..

### – సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో ప్లంబర్ కేటాయించిన భూమిలో ఆ యూనియన్ మాటున ఆ యూనియన్ లోని కొందరు కేటుగాళ్లు దౌర్జన్యంగా భూమిని దోచేశారని అటువంటి వరిని గుర్తించి కేసు నమోదు చేయాలని సిపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒకటవ పోలీస్ స్టేషన్ పట్టణ సిఐ నాగేంద్ర ప్రసాద్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని సర్వేనెంబర్ 650–2 లో ప్రభుత్వం ప్లంబర్స్ కు కేటాయించింది. కానీ భూమి విలువ రేటు పెరగడంతో కొంతమంది పూర్తిగా ప్లంబర్స్ కార్మికులకు చెందకుండా అన్యాక్రాంతం చేయాలని ఒక్కొక్కరి పేరు మీద పది, పన్నెండు పట్టాలు సృష్టించి ప్లంబర్స్ కార్మికులకు మట్టి కొట్టే పరిస్థితి తీసుకొచ్చారు. అనేక సంవత్సరాలుగా ప్లంబర్ కార్మికుల సొంత ఇంటి కలను దూరం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్లంబర్స్ కార్మికుల భూమి లో కబ్జాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ ప్లంబర్స్ కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శి లక్ష్మీనారాయణ ,గోవింద రాజులు, తాజు ఆంజనేయులు, భాష, రామసుబ్బయ్య,అన్వర్ పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖలో పదోన్నతులు కల్పించండి

### – పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య శాఖ కేడర్ల ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే .అహరూన్ గారు కడప జోన్ వైద్య ఆరోగ్య సంచాలకులు డా. బి.రామ గిడ్డయ్య గారిని కోరారు. వివరాల్లోకి వెళితే కడప జోన్ లోని అనంతపురం, చిత్తూరు, కర్నూలు, కడప జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించమని రీజనల్ డైరెక్టర్ గారిని కలసిన సందర్భంగా పదోన్నతులు ఆలస్యం అవుతున్నాయని అన్ని క్యాడర్ల సీనియారిటీ జాబితాలను వెంటనే విడుదల చేసి అభ్యంతరాలను తెలియచేసే అవకాశం ఇవ్వాలని అందుకు ముందస్తుగా లిస్ట్ లను విడుదల చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి గుర్తింపు సంఘాలతో సమావేశం నిర్వహించాలని కోరారు, ఆర్ డి డాక్టర్ బి. రామగిడ్డయ్య స్పందిస్తూ ఉద్యోగుల సంక్షేమం తనకు ముఖ్యమని పదోన్నతులు వెంటనే చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.డి భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి సంఘ నాయకులు స్టేట్ జాయింట్ జనరల్ సెక్రటరీ బాలకృష్ణ, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, సంపత్ కుమార్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు షేక్ బాబా సాహెబ్, కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై. శ్రీనివాసుల రెడ్డి, భాషా, సుధాకర్ రాజు, వీరేంద్ర, రామసుబ్బారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ ,లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు నాయక్ లు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ...

### నేటి నుండి దరఖాస్తులు ఆన్లైన్లో స్వీకరణ : ప్రిన్సిపాల్ నాగసత్య



గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండల స్థానిక కస్తూరిబా పాఠశాల ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం, 7 8 9 తరగతిలో మిగిలిన సీట్లు భర్తీ కోసం 2025–2026 విద్యా సంవత్సరం గాను సీట్లకు పి ఆర్ సి టీచర్ స్కూల్ ట్రైనింగ్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ నాగ సత్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 7 8 9 వ తరగతిలో కేవలం మిగిలిన సీట్లుకు మాత్రమే ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పి ఎస్ టి టి పి ఆర్ సి స్కూల్ టీచర్ ట్రైనింగ్ ఒకేషనల్ గ్రూప్ కు 40 సీట్లు అందుబాటులో ఉంటాయని అని అన్నారు . ఈనెల 22 నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అందుబాటులో ఉంటుందని అన్నారు. http ://ఏపీ కేజీబీవీ.ఏపీ ఈ ఎఫ్ ఎస్ ఎస్.ఇన్ // వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కస్తూర్బా బాలికల విద్యాలయాలు ఉన్నత లక్ష్యంతో ఏర్పాటైన కేజీబీవీలో వేలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తు న్నామన్నారు గతంలో 6 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందించేవారు ప్రస్తుతం కేజీబీవీ లో ఇంటర్ వరకు విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని ఆమె వివరించారు. మరిన్ని వివరాలకు గార్లదిన్నె కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ నాగసత్యను సంప్రదించాలని తెలిపారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలు చేరండి

**– అనంతపురం రూరల్ డిఎస్పి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం రోడ్డు , కదిరి జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు**

**– నంబరు ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలు స్వాధీనం... నంబరు ప్లేట్లు అమర్చుకుని తీసుకెళ్లాలని సూచనలు చేసిన పోలీసులు**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యాలు చేరుకోవాలని అనంతపురం రూరల్ డిఎస్పి టి వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పి ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్ లోనూ మరియు ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకుతోటపల్లి వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు. హరహదారుల గుండా వచ్చి వెళ్లే టూ వీలర్లు, ఫోర్ వీలర్లను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ముఖ్యంగా నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నంబర్ ప్లేట్లు అమర్చుకొని తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం వాహనదారులతో డిఎస్పి మాట్లాడారు. ప్రతి టూ వీలర్ వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ కు స్వస్తి పలకాలన్నారు.

అతివేగంగా ప్రయాణించడం కూడా ప్రమాదకరమైనదేనని సూచించారు. అంతేకాకుండా... ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చట్టపరంగా రోడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్పీ తో పాటు అనంతపురం రూరల్ సిఐ ఎస్ఐలు శేఖర్, హేమంత్ కుమార్, రాంబాబు, విజయ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లాపై కన్నెత్తి చూడని ఇన్చార్జి మంత్రి...

### – సమావేశం నిర్వహించి 4 నెలలు దాటిన కనిపించని వైనం...

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు తొమ్మిది నెలలు అవుతుండగా, శ్రీ సత్య సాయి జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా నియమితులైన అనగాని సత్యప్రసాద్ జిల్లాపై కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత ఏడాది అక్టోబర్ చివరిలో శ్రీ సత్యసాయి జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నియమితులయ్యారు. ఇన్చార్జి మంత్రిగా నియమితులైన తర్వాత మంత్రి అనగాని సత్యప్రసాద్ గత ఏడాది నవంబర్ 4వ తేదీ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు పట్టణంలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధి కోసం చేపట్టాల్సిన అంశాలపై, తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై తరచూ సమావేశం నిర్వహిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని నవంబర్ 4వ తేదీ జరిగిన సమావేశంలో ఇన్చార్జి మంత్రి ప్రకటించి వెళ్లిపోయారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైన అనగాని సత్యప్రసాద్ 160 రోజుల క్రితం సమావేశం నిర్వహించి వెళ్లిపోయారు. అప్పటినుంచి జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిస్థాయిలో సమీక్షలు నిర్వహించలేకపోయారు. శ్రీ సత్యసాయి జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించడానికి సమావేశం నిర్వహించాల్సిన ఇన్చార్జి మంత్రి జిల్లా వైపు కన్నెత్తి చూడడం లేదంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రులు 15 రోజులకు ఒకసారి జిల్లాలో పర్యటించి, అక్కడి పరిస్థితులపై సమీక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకవైపు ఆదేశిస్తున్నప్పటికీ, జిల్లా ఇన్చార్జి మంత్రి దాదాపు 5 నెలలు అవుతున్న జిల్లాకు రాకపోవడం గమనార్హం. అతి తక్కువ వర్షపాతం కల శ్రీ సత్యసాయి జిల్లాలో యువతకు అవసరమైన పరిశ్రమలు నెలకొల్పడం, రైతులకు,కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడం తదితర వాటిపై జిల్లా ప్రజా ప్రతినిధులతో, అధికారులతో చర్చించి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాల్సిన ఇంచార్జి మంత్రి జిల్లాపై కనీస దృష్టి సారించకపోవడంతో పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శ్రీ సత్య సాయి జిల్లాలోని ఇద్దరు మంత్రులు వారి నియోజకవర్గాలపై ఎక్కువ దృష్టి సారిస్తుండగా, జిల్లా వ్యాప్తంగా అన్ని విషయాలపై అవగాహన పెంచుకొని అభివృద్ధి వైపు జిల్లాను తీసుకు వెళ్ళడానికి ప్రయత్నించాల్సిన ఇంచార్జ్ మంత్రి జిల్లాకు దూరంగా ఉండడం పట్ల అధికార పార్టీలోని నాయకులు కార్యకర్తలు అసంతృప్తిలో ఉండిపోయారు.

## పేద కుటుంబాన్ని ఆదుకున్న నిత్య సురభి..

### – రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేత

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి, ప్రభుత్వ ఆసుపత్రి పీడియాట్రిషన్, డి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ జి .హేమలత ఆధ్వర్యంలో పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందించారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటైజర్ వర్కర్ గా పనిచేస్తున్న షకీలాకు ఐదు మంది పిల్లలు, ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. దయాలసిస్ చేయించుకుంటూ ఉన్నారు. అగ్ని ప్రమాదం కారణంగా ఇల్లు పూర్తిగా కాలిపోయింది.. ఆ ఇంటిలో ఉన్న వారందరూ చనిపోయారు.. అయితే ఏడు రోజుల బాబు మాత్రమే గాయాలతో ఉండగా ఆ బాబుని షకీలా దత్తత తీసుకొని పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈమె అనారోగ్యంతో ఉండటంతో జీవనం భారమైంది. ఈ విషయాన్ని గమనించిన నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మలమురళి తన వంతు బాధ్యతగా సహాయం చేయాలని భావించారు. ట్రస్ట్ సభ్యులు మహేష్ వారి నాన్న దివంగత మల్లికార్జున వారి వర్ధంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా




నిర్మలమురళి, డాక్టర్ హేమలత కలిసి శుక్రవారం ఆమెకు రెండు నెలలకు సరిపడా సరుకులతో పాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ , ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు పోలేటి రత్నమయ్య, ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు మిద్దెల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



## రీ సర్వే రెండో విడత కొర్రకోడు, ఇప్పేరు రెవెన్యూ గ్రామాలలో ప్రారంభం..

కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు, కొర్రకోడు గ్రామ రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో రీ సర్వే రెండు విడతలుగా చేపడుతున్నట్లు రిసర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు తో గ్రామ సమావేశంలో మాట్లాడుతూ...రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం,రీ సర్వే చేయుటకు జిల్లా రెవెన్యూ అధికారులు వారు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఇందులో భాగంగా శుక్రవారం కొర్రకోడు, ఇప్పేరు గ్రామం నందు రి సర్వేకు సంబంధించి గ్రామసభ లు ర్యాలీ నిర్వహించడం జరిగిందని,ఈ గ్రామ సమావేశాలకు,కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ తిప్పే నాయక్, రి సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ మండల సర్వేయార్ గ్రామ సచివాలయ రెవెన్యూ అధికారులు పాల్గొనడం అయినది. రీ సర్వే కి సంబంధించి రైతులందరూ విధిగా హాజరై వారి యొక్క భూ సరిహద్దులను చూపించి సర్వే అధికారులు వారికి సహకరించాలని అలాగే సమస్యలు ఏవైన ఉంటే రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ వద్దసమస్యను అప్పీలు ద్వారా పరిష్కరించుకోవాల్సిందిగా రెవెన్యూ అధికారులు తెలియజేశారు, రైతులందరూ తమ యొక్క ఫోటో, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ ,ఫోన్ నెంబర్ పట్టాదారు పాస్ పుస్తకం నకలు కాపీని గ్రామ రెవెన్యూ అధికారికి ఇవ్వవలసిందిగా తెలియజేశారు..

## యువకుడు పురుగుల మందు తాగి మృతి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని లింగమనల్లి గ్రామానికి చెందిన బసవరాజ్ అనే యువకుడు (24) మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. తమ కుటుంబ సభ్యులైన కురుబ భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానమని రెండో కుమారుడైన బసవరాజు (24) సంవత్సరాలు వ్యవసాయం చేస్తూ జీవనం చేస్తున్నాడని, వీరు తమ ఇంటికి 20 లక్షల రూ., ల వరకు అప్పు చేసినారని, భూమి అమ్మి అప్పు తీర్చడానికి భూమి కోర్టులో వాజ్యం పెండింగ్ లో ఉండటంతో, అప్పులు తీర్చడానికి బాధపడుతూ ఉండి, వారి పొలం వద్ద పురుగుల మందు తాగి పడిపోవడంతో అది చూసిన చుట్టుపక్కల వారు గమనించి బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ గురువారం రాత్రి చనిపోగా శుక్రవారం తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి ఎద్దుల శ్రీకాంత్ రెడ్డి ఆచూకీ లభ్యం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని ఎద్దులవారిపల్లి గ్రామానికి చెందిన బీ.టెక్ విద్యార్థి ఎద్దుల శ్రీకాంత్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అదృశ్యమైనట్లు తండ్రి లక్ష్మిరెడ్డి ఇటీవల నల్లమాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలోనే శ్రీకాంత్ రెడ్డి అదృశ్యం కావడానికి కారణాలు తెలుసుకొని సిఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐ సత్య నారాయణ, పోలీసు బృందం ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. హైదరాబాద్ లో శ్రీకాంత్ రెడ్డి ఉన్నట్లు గుర్తించి అక్కడ నుంచి తీసుకొచ్చి శుక్రవారం మండల తహసీల్దార్ రంగనాయకులు ముందు హాజరు పరిచి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. తల్లిదండ్రులతో గొడవ పడి వెళ్లాడని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించినట్లు తెలిపారు. దీంతో పోలీస్ సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీ ఎస్టీ ల కాలనీ వాసులకు స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ ఇతర వర్గాల కులాల వారికి దహన సంస్కారాల నిమిత్తం ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూములు కేటాయించాలని సత్య సాయి జిల్లా డివిఎంసి నెంబర్ రామాంజనేయులు శుక్రవారం నల్లమాడ మండల తహసీల్దార్ రంగనాయకు లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి కి ఆరడుగుల స్థలం అవసరమని ఆ ఆరడుగుల స్థలం కోసం ఆయా కాలనీవాసులు చనిపోయిన రోజున నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం పై ఎన్నోసార్లు జిల్లా అధికారులకు సైతం వినతి పత్రాలు ఇచ్చిన స్పందన కరువైందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మానవతా దృక్పథంతో స్మశానవాటికలకు స్థలం కేటాయించాలన్నారు. ముఖ్యంగా దొన్నికోట నల్లమాడ గ్రామంలో ఈ సమస్య ఎన్నో ఏళ్లుగా ఉంది. ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ ను కోరారు.

## దీర్ఘకాలిక వ్యాధులు, ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులను...

### 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్ విధుల నుంచి మినహాయించాలి - యుటిఎఫ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ విధుల నుంచి దీర్ఘకాలిక వ్యాధులు (క్యాన్సర్, గుండె, నరాలు, కిడ్నీ, వెన్నెముక మొదలగు వాటికి సంబంధించిన రోగాలు), చంటి బిడ్డ తల్లులు, గర్భవతులైన మహిళా ఉపాధ్యాయులను మినహాయించాలని డీఈవో ప్రసాద్ బాబును కలిసి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న వారిని వైద్యుల సూచనల మేరకు మినహాయింపులు ఇవ్వాలని, 58 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులకు స్పోర్ట్ వాల్యుయేషన్ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే తగినంత మంది స్పెషల్ అసిస్టెంట్స్ ను నియమించాలని వారికి టిఏ, డిఏ లు కూడా చెల్లించాలని కోరారు. వారిలో సుదూర ప్రాంతాలలో నివాసాలు ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. పదవ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా ప్రభుత్వ సెలవు రోజులలో పాఠశాలలకు వెళ్లి విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఎన్.సి.ఈ.ఆర్.టి సూచనల మేరకు సీసీఎల్స్ మంజూరు చేయాలని యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. గత 12 సంవత్సరాలుగా ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ పీజీటీ టీజీటీ ఉపాధ్యాయులకు ఇప్పటివరకు రెగ్యులరైజేషన్ చేయలేదు. ప్రొహిబిషన్ డిక్లరేషన్ కు సంబంధించి



పోలీస్ వారి ఎంక్వయిరీ కూడా పూర్తి అయినది. కావున ఇప్పటికైనా ఏపీ మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ పీజీటీ టీజీటీ ఉపాధ్యాయులకు రెగ్యులరైజేషన్ చేసి ఉత్తర్వులు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు ప్రధాన కార్యదర్శి లింగమయ్య గౌరవాధ్యక్షులు రమణయ్య జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ సీనియర్ నాయకులు నాగేంద్ర ఆడిట్ కమిటీ సభ్యులు గంగాధర్ ఏపీ మోడల్ స్కూల్ నాయకులు వెంకటేశులు శివానంద వివిధ మండలాల నాయకులు పవన్ పవన్ కుమార్ రాజేంద్ర శ్రీనివాసులు ఆదిశేషయ్య నాగేంద్ర వీరేశ్వరాచారి మహమ్మద్ గౌస్ శివకుమార్ సంపత్ కుమార్ జగదీశ్వర రెడ్డి విజయుడు వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 23న సిపిఐ బహిరంగ సభకు చేతివృత్తిదారులు పెద్ద ఎత్తున తరలిరండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** 23న సిపిఐ బహిరంగ సభకు చేతివృత్తిదారులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సి పి ఐ ప్రధాన కార్యాలయంలో చేతి వృత్తిదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సి. లింగమయ్య మాట్లా డుతూ సిపిఐ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్య దర్శి మాజీ ఎమ్మెల్యే కె రామకృష్ణ పాల్గొంటారన్నారు. ఆదివారం 23న సాయంత్రం అనంతపురంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే బహిరంగ సభకు చేతి వృత్తిదారులందరూ తరలిరావాలన్నారు. బిజెపి నరేంద్ర మోడీ దుష్ట పరిపాలనకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం భారతదేశ వ్యాప్తంగా మార్చి 23 సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకుని ఏప్రిల్ 14 బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు ప్రచార కార్యక్రమానికి సిపిఐ జాతీయ సమితి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో




ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి.వి హరికృష్ణ రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సి నాగప్ప, గీత పనివాళ్ల సంఘం జిల్లా కార్యదర్శి రఘు, జిల్లా నాయకులు నాగరాజు, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, చేతి వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు టిసి భూషణ గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ, గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం నగర నాయకులు సి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీ మోసంతోనే అభివృద్ధికి నోచుకోని మాదిగలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంతోనే మాదిగలు 20 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ ఫలాలు కోల్పోయి ఉద్యోగ, విద్య, సంక్షేమ పథకాలలో అభివృద్ధికి నోచుకోక వెనుకబడిపోయారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బీసీ ఆర్ దాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ 2008లో కాంగ్రెస్ హయాంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ కలిసి కోరగా, మాకు పార్లమెంట్లో పూర్తి మద్దతు లేదని, మిగిలిన రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీల మద్దతు లేఖలు తీసుకొస్తే వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని చెప్పడంతో మందకృష్ణ అప్పట్లోనే బిజెపి, ఆర్జెడి, ఎన్సిపి, సిపిఎం, టిడిపి, జెడిఎస్, టిఆర్ఎస్, శివసేన, వైఎస్ఆర్సిపి పార్టీ అధినేతలను కలిసి వర్గీకరణకు మద్దతుగా లెటర్లు కూడా తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి ఇస్తే 20 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేసిందని దాస్ విమర్శించారు. అందుకే ఆ పార్టీకి నేడు దేశంలోనే నామరూపాలు లేకుండా పోయిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీను మాదిగలు నమ్మవద్దని దాస్ తెలియజేశారు.

## ఎస్ సి. వర్గీకరణ సాధకుడు మంద కృష్ణ మాదిగ

**మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎస్ సి రిజర్వేషన్స్ వర్గీకరణ తో సామాజిక న్యాయం జరగాలని మంద కృష్ణ మాదిగ 1994 లో ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( యం ఆర్ పి యస్ )ని స్థాపించి గత 30 సంవస్తారాలుగ అనేక రకాలుగా పాదయాత్రలు ,సైకిల్ యాత్రలు ద్వారా ఉద్యమాలు చెయడంజరిగిందని ఈదేపో రాటంలో అనేక మంది ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందని చివరి కి కృష్ణ మాదిగ పోరాటం ఫలించిందని తెలియ జేశారు , అలాగే మాదిగ జాతి కృష్ణ మాదిగ త్యాగం మరువదని తెలియ జేశారు .

### ప్రభుత్వాలకు కృతజ్ఞతలు

కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతోసుప్రీం కోర్టు తీర్పు ద్వారా ఎస్ సి వర్గీకరణ రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల చేత జరగడం తో మాదిగల చిరుకాల అకాన్ష నెరవేరిందని ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులకు రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము భవిషత్తులో జిల్లాల ప్రాథ పాదికగా వర్గీకరణ చేసి 59 ఎస్ సి కులాలకు మరింత సమ న్యాయం జరిగేల రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు .